ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 11, ఏప్రిల్ 2025 16 పేజీలు





# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

15వ పేజీలో...

## భద్రాచలం పోలీస్‌స్టేషన్‌లో..

# ఏసీబీ దాడులు



పట్టుబడిన వ్యక్తులు

### సీఐ రమేష్, గన్‌మెన్ రామారావు, బయట వ్యక్తి కార్తీక్‌పై కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ వై.రమేష్

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సీఐ బరపాటి రమేష్, సీఐ గన్‌మెన్ రామారావు, పోలీసు శాఖకు సంబంధం లేని బయట వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడుతూ ... మార్చి 19వ తేదీన భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద విధులు పట్టణ పోలీసులు విధులు నిర్వర్తిస్తుండగా లక్ష్మీపురం నుంచి వస్తున్న ఒక గ్రావెల్ కలిగిన లారీ రావడంతో ఎటువంటి అనుమతితో గ్రావెల్‌ను నడుపుతున్నావని పోలీసులు ప్రశ్నించారు.

16లో..



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ




8వ పేజీలో...

## అక్కడ పైసలిస్తేనే..

# ఫైల్ కదిలేది?

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా..

అన్నీ తానై చక్రం తిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్

సంతకానికే పరిమితమైన సబ్ రిజిస్ట్రార్..

కసరత్తంతా సారు కనుసన్నల్లోనే...

బేరం కుదిరితేనే ఫైలు కదిలేది..

లేకుంటే గంటలు, రోజులు తిరగాల్సిందే...

కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లదే హవా..

నేరుగా వెళితే కొర్రీలు పెడుతున్న వైనం

ఏజెంట్ కోడ్ ఉంటే పరుగులు పెడుతున్న ఫైళ్లు

కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వెలుగుచూస్తున్న వసూళ్ల పర్వం..??

కూసుమంచి, (ప్రభాతవార్త) : అక్కడ అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా అమ్యామ్యాలకోసం కొర్రీలు పెట్టడం ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్య. ఏ హోదాలో వచ్చిన వ్యక్తిని ఎంత వసూలు చేయాలో నిర్ణయించడంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సార్ ది ప్రత్యేక శైలి. నిరక్ష రాస్యులు కార్యాలయంకు వస్తే వారి వేషధారణ, హావభావాలు చూసి వారి వద్ద ఎంత పిండవచ్చో, అదే సూటుబూటు వేసుకుని వస్తే వారి దగ్గర ఎంత లాగవచ్చో ఈయనకు ఈయనే సాటి. ఒకవేళ అడిగినంత ముట్టచెప్పలేదో ఇక ఆ ఫైలు బూజు పట్టాల్సిందే... తిరిగితిరిగి చెప్పులు అరగాల్సిందే... అంటే కార్యాలయానికి వచ్చే వారు ఏదో రకంగా సారుతో రాజీకి రావాల్సిందే...కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై 'ప్రభాతవార్త' అందిస్తున్న విశ్లేషణాత్మక కథనం...

16వ పేజీలో...

## పాలకులారా ఇకనైనా..

# స్పందించండి

మధిర ప్రభాతవార్త : రైల్వే మూడో లైన్ నిర్మాణం పనులు పట్టణ ప్రజల్లో వర్తక వ్యాపార వర్గాల్లో ఆందోళన నింపేదిగా మారింది. పట్టణాన్ని రెండుగా చీలుస్తున్న రైల్వే ట్రాక్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం హామీలు 20 ఏళ్లుగా అడుగు ముందుకు పడకపోవడంతో త్వరలోనే ట్రాక్ నిర్మాణం పూర్తయితే ఇరు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి...

ఉమ్మడి రాష్ట్రంలో ఓ వెలుగు వెలిగిన మధిర ప్రాంతం ఆ తరువాత కొనసాగుతున్న పరిస్థితులు తిరోగమన దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు. వర్తక వ్యాపార వర్గాలతో విద్యాసంస్థలతో నిత్యం రద్దీగా ఉండే నియోజకవర్గ కేంద్రంలో ప్రస్తుతం సాయంత్రం 8 దాటితే రోడ్లపై మనుషులే కనిపించని పరిస్థితి నెలకొంది... రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాలు కొంతమంది వర్తక వ్యాపారుల వ్యక్తిగత ఆస్తుల పరిరక్షణ వ్యవహారాలు కొద్దిరోజుల్లో పట్టణ వ్యాపారాలపై తీవ్రప్రభావిత పరిస్థితులు నెలకొననున్నాయి. పట్టణాన్ని మధ్యగా చీల్చుతూ వెళ్లే సౌత్ సెంట్రల్ రైల్వే కారిడార్ తో వన్ టౌన్ టూ టౌన్ గా ఉన్న పట్టణం మధ్య రాకపోకలకు ఆర్‌ఓబి మాత్రమే ప్రధాన రహదారిగా

రైల్వే అండర్ పాస్ నిర్మాణంపై హామీలు బుట్ట దాఖలు

ట్రాక్ వద్ద గోడ నిర్మాణ పనులు చేపడుతున్న రైల్వే శాఖ

ప్రత్యామ్నాయ దారి లేక పోతే రాకపోకలకు ఇబ్బందే

ఇప్పటికే "భోని" కూడా కాకుండానే మూతపడుతున్న దుకాణాలు

తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు, ప్రజానీకం.....

# అడవుల్లో మందుపాతరలు...

**ఆదివాసులను అడ్డుకుంటున్న మావోయిస్టులు... - సోషల్ మీడియా వేదికగా హల్‌చల్...**

కొత్తగూడెం క్రైం, జనవరి 10 – ప్రభాతవార్త:

అడవుల్లో మందుపాతరలు... ఆదివాసులను అడ్డుకుంటున్న మావోయిస్టులు... అనే విషయాలు ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో వెంకటాపురం, వాజేడు మండలాల్లోని ఆదివాసీ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తూ సీపీఐ మావోయిస్టులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆపరేషన్ కగార్ దాడి నుంచి రక్షణ పొందడానికి కర్రెగుట్టలపై బాంబులు పెట్టామని, అటువైపు వేటకు, తునికాకు సేకరణకు ఇతర అటవీ ఉత్పత్తుల కోసం ఎవరూ వెళ్లకూడదంటూ ఆదివాసీ ప్రజలకు హుకుం జారీ చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు...

– నిత్యం ఆదివాసీ ప్రజలపై ఆధారపడి బ్రతికే మీరు... అడవులే ఆధారంగా జీవనోపాధి పొందుతున్న ఆదివాసీ ప్రజలను అడవుల్లోకి రావొద్దని చెప్పే అధికారం మీకెవరిచ్చారు..

– భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను నియంత్రించే అధికారం మీకెక్కడిది

– అడవుల్లో విచ్చలవిడిగా మందుపాతరలు పెడితే ఆదివాసుల బ్రతికేదెలా

– మమ్మల్ని బ్రతకనివ్వరా.. మా ప్రాంతాలపై మీ పెత్తనమేంటి...

– మేము అడవుల్లోకి వెళ్లకుండా ఇంకెక్కడికి వెళ్లాలి... మీరు తలదాచుకోవడానికి మా ప్రాంతాలే దొరుకుతాయా... అంటూ కరపత్రాలు విడుదల చేసి ఆదివాసీలను ప్రశ్నిస్తున్నారు. ఆదివాసీ యువజన సంఘం పేరుతో అజ్ఞాతంగా ఏర్పడిన ఒక సంఘం మావోయిస్టులు చేస్తున్న అరాచకాలను అడ్డుకుంటూ వారిని నిలదీస్తున్నారు. కరపత్రాల ద్వారా ఆదివాసీ ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తున్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**- శిక్ష పడే విధంగా కృషి చేసిన న్యాయాధికారులు, పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, జనవరి 10 – ప్రభాతవార్త:

పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గారు గురువారం తీర్పును వెల్లడించారు. కేసు వివరాలు ఇలా... ఇల్లందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్యా నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలయిన ఆరు సంవత్సరాల బాలికను, నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 04.07.2024 తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయినాడు. ఇట్టి విషయమై బాలిక తండ్రి గత ఏడాది జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ప్రస్తుత కొత్తగూడెం డిఎస్పి ఎస్కె.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టినారు. తదనంతరం ఇల్లందు డిఎస్పి చంద్రభాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. ప్రాసెక్యూషన్ తరపున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము గౌరవ జడ్జి గారు భూక్యా నాగేష్ అలియాస్ నాగేశ్వరరావుపై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సిఐ సత్యనారాయణ మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మీ, భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కె అబ్దుల్ ఘని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావు లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.









## జాబ్ మేళా విజయవంతం చేయుటకు సమన్వయంతో పనిచేయండి

**జాబ్ మేళా ఏర్పాట్లను బల్దియా కమిషనర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన**

**అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాట్ల పై దిశా నిర్దేశం**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంతో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళా విజయవంతానికి జిల్లాలో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభిప్రాయపడ్డారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఎం కె నాయుడు కన్వెన్షన్ హాల్ లో నేడు (శుక్రవారం) వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు10 వేల ఓ పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాల్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాల్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసికి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి నీడ ఉండేలా ఏర్పాట్లను పర్యవేక్షి ంచి జాబ్ మేళాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్ఐఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు

**- ప్రారంభించిన ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, జనవరి 10 – ప్రభాతవార్త:

హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో కొత్తగూడెం సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులకు హెల్త్ క్యాంపును ఎస్ఈ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంపు సుమారు 100కు పైగా విద్యుత్ ఉద్యోగులకు బీపీ, షుగర్, ఈసీజీ, కార్డియాలజీ యశోద ఆస్పత్రి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలరాజు కోట్ల (సర్జికల్ అంకాలజిస్టు), డాక్టర్ మజీద్ (కార్డియాలజిస్టు), మేనేజర్, సిబ్బంది, ఎస్ఈ మహేందర్‌తో పాటు డీఈ కృష్ణ, పీఎస్‌వీఎస్ నందయ్య, రంగస్వామి, శ్రీధర్, రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## టిడిపి నాయకునికి ఆంధ్రా ముఖ్యమంత్రి ఆర్థికసాయం

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆ రాష్ట్ర సెక్రెటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన చికిత్స కోసం రూ.5లక్షలు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట టిఎన్‌టియుసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, మాజీ రాష్ట్ర కార్యదర్శి సుతార వెంకటనారాయణ, నాయకులు హరి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

కాటారం మండలం గారెపల్లి గ్రామంలో రంగు లక్ష్మీనారాయణ మరియు కాటారంలో బొల్ల ఉప్పలయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా గుమ్మళ్లపల్లి గ్రామంలో చల్ల రాజు భాయ్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్‌జోడు శ్రీనివాస్, పంతకాని నదువలి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదువలి, శ్రీలక్ష్మి చౌదరి, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారి, చీమల వంశీ, తైనేని సతీష్, గుండ్లపల్లి అశోక్, గంట శ్రవణ్, జాడి శ్రీశైలం, జగిరి మహేష్, వసుల శంకర్, గంట సమ్మయ్య, పాగే రజాకార్, అనుమల రమేష్, పోడేటి లింగయ్య, కొండా తిరుపతి, సంతోష్, గుమ్మళ్లపల్లి లో రాజేంద్రప్రసాద్, మహేష్, వావిల్ల సుమన్ తదితరులు ఉన్నారు.

## సెల్‌ఫోన్ దొంగకు ఆరు నెలల జైలుశిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సెల్‌ఫోన్ దొంగతనం కేసులో బండారు సాయితేజ అనే వ్యక్తికి సీసీ నెంబర్ 530/2022 ప్రకారం ఆరు నెలల జైలు శిక్షను భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ విధించారు. గురువారం నేరం రుజువు అవ్వగా తుది తీర్పును ప్రకటించారు. ఈ కేసును విచారణ అధికారిగా శివరామకృష్ణ కేసు నమోదు చేయగా ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ శ్రీనివాస్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్‌గా నరసింహారావులు వ్యవహరించారు.

## నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి -సీపీయం



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని మార్కెట్ యార్డులో రైతులు ధాన్యం మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు అక్కడ ఉన్న మార్కెట్ అధికారులు సొసైటీ అధికారులు పర్దాలు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి మొక్కలు వస్తున్నాయని వాపోయారు.గురువారం సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్ల రైతు పంట తడిసి ముద్దయిందని ఒక రైతు ఆవేదన చెందాడని, అందుకు అధికారుల మార్కెట్ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం వారి పైన చర్యలు తీసుకోవాలని తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, పర్దాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, ఎస్కే అబిదా, రాయల వెంకటేశ్వర్లు, కత్తి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పుడికతీత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలో కొంగ వాగు వద్ద తలపెట్టిన పూడికతీత కార్యక్రమాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చెరువుకి లోతు ఎక్కువగా తీయడం కొరకు స్వయంగా వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి కొంగవాగు చెరువు పూడిక లోతుగా తీయమని చెప్పారు. అలాగే అలుగు రేజ్ చెస్తే నీళ్లు నిల్వఉంటే దాల్వాశార్వ రైతులు పంటలు పండించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంక అబ్బులు, ఆర్లగూడెం రైతులు నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :



మండలంలోని గురువారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది పోలీసులు వివరాలు ప్రకారం అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీ భాస్కరపురం గ్రామానికి చెందిన తేజావత్ శ్రీను 50 సంవత్సరాలు అనే వ్యక్తి పని నిమిత్తం పెంట్లో నుండి రాజాపురం వెళ్తుండగా.. అదే సమయంలో రాజాపురం నుండి పెంట్లం వైపు వస్తున్న ట్రాక్టర్ నామవరం పెంట్లం గ్రామాల మధ్య కరకవాగు వద్ద మోటార్ సైకిల్ పై వస్తున్న శ్రీను ను బలంగా ఢీకొనడంతో ఘటన స్థలములోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు .

## మణుగూరులో ఎక్సైజ్ దాడులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



మణుగూరు మండలంలో ఎక్సైజ్, పోలీస్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పగిడేరు, వద్దిపెల్లి గ్రామాల్లో 800లీటర్ల విప్పపువ్వు పానకాన్ని ధ్వంసం చేసినట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు.

## పూజారి వీరభద్రరావు దిశ దినకర్మల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పూజారి సూర్యచంద్రరావు తండ్రి పూజారి వీరభద్రరావు ఇటీవల గుండెపోటుతో మరణించగా గురువారం జరిగిన వీరభద్ర రావు సంస్మరణ సభ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొని వీరభద్ర రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి(సత్యాలు), కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), నరసాపురం మాజీ సర్పంచ్ వర్స శివరామకృష్ణ , మండల నాయకులు కుంజా శ్రీనివాసరావు, కెల్ల శేఖర్, పోడియం సుబ్బారావు, మోత్కూరి శ్రీకాంత్,ఎస్కే ఖాదర్, జెట్టి రామకృష్ణ, కనుకు ముత్తయ్య,ఆకారపు శ్రీనివాస చారి, కోడి చంటి, జేఎస్సీ నాయకులు రాయపూడి ఏసురత్నం, సీనియర్ సిటిజన్స్ వీరమాచినేని కోటేశ్వరరావు, గంగుల సత్యనారాయణ రెడ్డి, బోదొజు పార్థసారథి. తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఫోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:

ఫోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... ఇల్లందు మండలం తంగేళ్ల గడ్డకు చెందిన భూక్య నాగేశ్వరరావు ఏలియాస్ నగేష్ గత ఏడాది జూలై 4వ తేదీన తన బంధువు అయిన ఆరు సంవత్సరంల బాలికను, నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి రమ్మని తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యం చేయగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయాడు. ఈ విషయమై అమ్మాయి తండ్రి గత ఏడాది జూలై 5 న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేసుకోగా కొత్తగూడెం డిఎస్పి (ఇల్లెందు ఇన్చార్జి డిఎస్పి) అబ్దుల్ రహమాన్ విచారణ చేసి తదనంతరం ఇల్లందు డిఎస్పి ఎం.చంద్ర బాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసెక్యూషన్ తరపున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము జడ్జి భూక్యా నాగేష్ అలియాస్ నాగేశ్వరరావుపై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది మందికి జరిమానాలు

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టారు. రెండు కేసులలో జరిమానా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై. విజయ తనిఖీ చేయుచుండగా ఎనిమిది మంది వ్యక్తులు వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా ఎనిమిది జరిమానా విధించారు.

## పాపకొల్లులో ప్రైవేటు క్లినిక్ సీజ్

- అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు
- ఎన్సిడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మధువరన్

జూలూరుపాడు, జనవరి 10 – ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో ఓ ప్రైవేట్ క్లినిక్ ను డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు గురువారం ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరుణ్ తనిఖీ చేశారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్నార నీ గుర్తించి క్లినిక్ ను సీజ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు క్లినిక్ ను తనిఖీ చేశామని తనిఖీలో హైడోస్ బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీబయోటిక్స్ స్టెరాయిడ్స్ ఎ సెప్టీ కండిషన్స్ సిరంజిస్ ఫార్మస్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించామన్నారు అన్ని పరిశీలించిన తర్వాత అర్హతకు మించి వైద్యం చేస్తున్నారని గుర్తించామని ప్రైవేటు వైద్యునికి నోటీస్ ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు మండలంలో ఎవరైనా ప్రైవేటు క్లినిక్ లో అర్హతకు మించి వైద్యం చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు అధికారి వెంట స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.



## ఏకలవ్య నిర్మాణాలను పరిశీలించిన పీవో

**-రహదారి సమస్య తలెత్తడంతో క్షేత్రస్థాయిలో పీవో పర్యటన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్‌ను ఐటిడిఏ పీవో రాహుల్ పరిశీలించారు. గురువారం ఏకలవ్య పాఠశాల నిర్మాణాలను పరిశీలించారు. ఇటీవల సీతారాంపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే రహదారి ఏకలవ్య నిర్మాణాలు జరగడంతో రహదారిని ఆక్రమించారని స్థానికులు ఆరోపించిన నేపథ్యంలో పీవో క్షేత్రస్థాయిలో ఆ పనులను పరిశీలించారు. ఏకలవ్య పాఠశాల నిర్మాణ రహదారిని ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు పీవో ముందు మొర పెట్టుకున్నారు. దీంతో పీవో ఇంజనీరింగ్ అధికారులను, రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఇరుపక్షాలకు తెలిపారు. ఆయన వెంట దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియంలో వంటకాల స్టాల్స్ ప్రారంభం

**-ప్రారంభించిన ఐటిడిఏ పీవో బి.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ప్రారంభించిన ట్రైబల్ మ్యూజియంను దర్శించుకోవడానికి పర్యాటకుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతుందని, పర్యాటకులు మ్యూజియంని, దర్శించుకోవడమే కాక గిరిజన వంటకాలను తనివి తీరా ఆశీర్వదిస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.



గురువారం సాయంత్రం మ్యూజియం ప్రాంగణంలో వివిధ రకాల గిరిజన వంటలకు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో నూతనంగా చైనీస్ ఫుడ్ కు సంబంధించిన స్టాల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతతరం నాటి గిరిజన కళాఖండాలను సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను పర్యాటకులకు ఆకర్షించేలా మ్యూజియంలో పొందుపరిచి సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం రోజున గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ప్రారంభించక ముందు నుండే ప్రతిరోజు పర్యాటకుల తాకిడి ఎక్కువైందని అన్నారు. మ్యూజియమును సందర్శించే పర్యాటకులు తప్పనిసరిగా సేంద్రియ వంటకాలతో కల్తీ లేని పుష్టికరమైన గిరిజన వంటకాలను అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఆదివాసి సాంప్రదాయ వంటకాలు, డ్రాగన్ ఫ్రూట్, ఆదివాసి బొమ్మలు, ఒనమాలు మిల్లెట్ హట్ మరియు ఆదివాసి సత్యం సమోసా పాయింట్ పాయింట్ ద్వారా పర్యాటకులు వివిధ తినుబండారాలు కొనుగోలు చేసి వాటి యొక్క రుచిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. స్టాల్స్ నిర్వాహకులు స్టాల్స్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యాటకులు కొనుగోలు చేసే తినుబండారాలను సరసమైన ధరలకు అమ్మకాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, స్టాల్ ఆర్గనైజర్లు రాజేందర్, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా ... రెవెన్యూ అధికారులు గురువారం దాడి చేసి బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని కొందరు వ్యక్తులపై ట్రాక్టర్‌పై ప్రభుత్వ బియ్యాన్ని తరలిస్తుండగా ... దుమ్ముగూడెం మండల రెవెన్యూ గిర్దావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, నర్సింహారావులు దాడి చేసి స్వాధీన పరుచుకున్నారు. సుమారు 5 క్వింటాల రేషన్‌బియ్యాన్ని స్వాధీన పరుచుకుని సివిల్‌సప్లై అధికారులకు సమాచారం అందించారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించిన సిబ్బందికి పారితోషకాలు ఇవ్వాలి

**-టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి. నారాయణను టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ తరపున కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు ,సూపర్వైజర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పారితోషి కాలు చెల్లించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ ... గత ఏడాది నవంబర్ నెలలో జరిగిన కుటుంబ సర్వే లో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు పారితోషికాలు చెల్లించకుండా జాప్యం చేయడం తగదని వెంటనే పారితోషికాలు విడుదల చేయాలని ఎంపీడీవోని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో సంబంధిత జిల్లా అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల సహాధ్యక్షులు ఎం.రమేష్ చంద్, కోశాధికారి ఎస్.ఆశాలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి కె.ఎం.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

**-వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం,సిపిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఖాళీ సిలిండర్లను ఉంచి, మహిళలు కట్టెల పొయ్యిని వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎమ్మెల్యే మాస్ లైన్ జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతూ వారికి అనుకూలమైన విధానాలు అమలు చేస్తోందని, పేదలపై భారాలు మోపుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధర తగ్గినప్పటికీ భారతదేశంలో మాత్రం బిజెపి ప్రభుత్వం గ్యాసు పెట్రోలు డీజిలు ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల రోజు, రోజుకుడ నిరుద్యోగం, పేదరికం అసమానతలు తీవ్రమవుతున్నాయని అన్నారు. ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని మరోవక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్, డీజిల్ పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపిని గద్దె దింపటానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పి. సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్.నారాయణ, నాదెళ్ల లీలావతి, టౌన్ కమిటీ సభ్యులు యు.జ్యోతి, కనక శ్రీ, కుంజా శ్రీనివాస్,ధనకొండ రాఘవయ్య, సిపిఐ నాయకులు నాయుడు, మహేష్,శ్రీనివాస్, కుమారి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు శివ, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి హాజరుకండి

**-బీఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం శుక్రవారం పట్టణంలోని రెడ్డిసత్రంలో జరిగే పార్టీ సన్నాహక సమావేశానికి భద్రాచలం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు హాజరు కావాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎంపీ (రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, పలువురు ముఖ్య నాయకులు హాజరవ్వనున్నారని తెలిపారు.




## పర్ణశాల రామయ్య దేవస్థానంలో ఘనంగా ఊంజల్ సేవ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవాలయంలో జరుగుతున్న శ్రీ రామనవమి బ్రహ్మోత్సవములలో భాగంగా గురువారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక ఉయ్యాలలో ఘనంగా ఊంజల్ సేవను అర్చకస్వాములు నిర్వహించారు. భద్రాచల ఆలయ స్థానాచార్యులు కె.ఈ. స్థలశాయి స్వామివారు స్వామివారి జోలలాల పాటలు ఆలపించి సేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం తిరువీధి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు యధావిధిగా సాంప్రదాయానుసారంగా నిర్వహించారు. స్వామివారికి నివేదనగా ప్రత్యేక ప్రసాదాన్ని ఆరగింపు చేసి భక్తులకు వితరణ చేయుట జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహణలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కారంపూడి కిరణకుమారాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ చార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## వరిపంట సాగుపై అవగాహన కార్యక్రమం


*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామం నందు ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్.నవీన్ కుమార్ మాట్లాడారు. వరిలో పురుగులను తెగుళ్లను తట్టుకుని స్వల్ప కాలిక రకాలను సాగు చేసి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని తద్వారా సాగు నీటిని పొదుపుగా వాడుకొని అధిక దిగుబడి పొందాలని సూచించారు. యాసంగి సాగులో స్వల్ప కాలిక రకాలను సాగు చెయ్యడం ద్వారా నీటి ఎద్దడిని అధిగమించి పంట ఏప్రిల్ నెలలో వడగండ్ల వానల బారిన పడకుండా కాపాడవచ్చునని వివరించారు. మిరప పంట సాగులో రసం పీల్చుకునే పురుగుల ఉధృతిని తగ్గించుకోవడానికి నీలి మరియు పసుపు రంగు అట్టలను విరివిగా మిరప తోటలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు పసుపు నీలి రంగు అట్టలను రైతులకు పంపిణీ చేశారు. ఉద్యానశాఖ ఉదయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లావణ్య విస్తరణ అధికారులు ఎం.డీ.ఆఫ్రిద్,ఏ. రామకృష్ణలు పంచాయతీ కార్యదర్శి జే.సర్వేశ్వర్ రావు, రైతులు పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

*బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:*



ఈ నెల 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా బూర్గంపహాడ్ మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే సరిచేయించడం పెయింటింగ్స్ కుడా వేయించాలని బూర్గంపహాడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమల రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు పిల్లి లాలయ్య మాట్లాడుతూ .. ఈనెల 14న జరిగేటువంటి, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ప్రతి పల్లెలో పండుగ వాతావరణంలా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమల్ల అజయ్, మహిళా నాయకురాలు పిల్లి ఆదిలక్ష్మి, లావణ్య, సంతోష్, సుధీర్, పిల్లి వెంకటేశ్వర్లు, అఖిల్, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగలా నిర్వహించబోతున్నాం : వనమా

**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగా నిర్వహించబోతున్నామని, రజతోత్సవ సభను విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రగతిభవన్‌లో జరిగిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గ నుండి వేలాదిమంది తరలిరావాలని, వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు 10 లక్షల మంది జనం తరలి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ పేరును చెరిపేయడం ఎవరి తరం కాదు, కెసిఆర్ తెలంగాణ చరిత్రలో మరో బాపూజీ అని, కెసిఆర్ హేయంలో తెలంగాణ రాష్ట్రం నాడు పురోగమనంలో నడిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లో రాష్ట్రం తిరోగమనంలో నడుస్తుంది అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసి సగర్వంగా తలెత్తుకొనేలా చేసిన జెండా గులాబీ జెండా అని, తెలంగాణ పాలిట భూతం కాంగ్రెస్, అబద్ధాలు, అన్యాయాలు, మోసాలు ఇది కాంగ్రెస్ పాలన విధానం, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచడానికి ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభ కు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానం పచ్చి అబద్ధం, తెలంగాణ ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ గారు, సీనియర్



నాయకులు కిలారి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీలో బాదావత్ శాంతి, బుక్య సోనా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపిటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,టీబీజీకేస్ నాయకులు కాపు కృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శులు బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

**- ఖాళీ సిలిండర్లతో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన**

**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**



కార్పోరేట్ సంస్థల పట్ల ఉదారంగా వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల పట్ల కేంద్రం క్రూరంగా వ్యవహరిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్రం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గ్యాస్ సిలిండర్ ను ఎత్తి వినూత్నంగా నిరసన వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బీజేపీ హయంలో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేదని రోజురోజుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుడు నిత్యావసర ధరలను కూడా కొనలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారుల పట్ల ఉదారంగా వ్యవహరిస్తూ, పేదల నడ్డి విరుస్తోందని బీజేపీ ని గద్దె దించకపోతే దేశం అదోగతిపాలవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా కేంద్రం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు కంచర్ల జమలయ్య, నేరెళ్ల రమేష్, జీ. నగేష్, భూక్యా శ్రీను, మామిడాల ధనలక్ష్మీ, రత్నకుమారి, దార్ల లక్ష్మీ, సునీత, కైసర్, షమీమ్, మెరుగు అనసుర్య, వీణ, విజయ్, పిడుగు శ్రీను, పాటి మోహన్, కూరపాటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి..

**- దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం చేయాలి**



**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మేడే లోపూ ఈఎస్ఐ అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎస్‌సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ (పా)ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈఎస్ఐ అమలతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్కే కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. డైరెక్టర్ పా తోటి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బి మధు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఈఎస్ఐ అమలుకు అంగీకరించినప్పటికీ అందుకు అవసరమైన నిధులు ఈఎస్ఐ కి జమ చేయకపోవడం మూలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈఎస్ఐ అమలకు నిధులు విడుదల చేయడంతో పాటు మే ఒకటో తేదీ నాటికి సింగరేణి వ్యాప్తంగా ఈఎస్ఐ అమల్లోకి తీసుకురావాలని డైరెక్టర్ పాను కోరారు. బెల్ట్ క్లీనింగ్ మరియు సెల్ పికింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు టన్నెల్ లోపల మరియు ఎత్తైన ప్రదేశాల్లో పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు జీవో కంటే అదనంగా 20 వేతనం చెల్లించాలని సర్క్యులర్లో ఉన్నప్పటికీ సింగరేణి యాజమాన్యం దాన్ని అమలు చేయడం లేదని తక్షణమే సర్క్యులర్ ప్రకారం 20 శాతం అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై స్పందించిన డైరెక్టర్ పా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని డైరెక్టర్ పా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎస్కే కేఎస్ సిఐటియు నాయకులకు హామీ ఇచ్చారు. కే బ్రహ్మాచారి, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన "కోనేరు"..



**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందజేసిన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలోని లబ్ధిదారులైన మైనార్టీలు ఎండి.సుల్తానా, షాహేన, సోఫియా, షాభా ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యంతో భోజనం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ... పేదవాడు కడుపు నిండా అన్నం తినాలని రేవంత్ రెడ్డిప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. మరి ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, 500కె గ్యాస్ సిలిండర్



అందినస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చటం, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు ఐకే సత్యనారాయణ, బావ్‌సింగ్, మాజీ ఉపసర్పంచ్ మహేష్,మాజీ కౌన్సిలర్ మసూద్, కొల్లు కొండలరావు,తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండలానికి సీతారామ ప్రాజెక్ట్ నీరు సమర్థవంతంగా అందించాలి

**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

జూలూరుపాడు మండలానికి సీతారామ ప్రాజెక్ట్ నిరు సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో జూలూరుపాడు మండలానికి సాగునీరు అందేలా ప్లానింగ్ రూపొందిస్తే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అంతర్భాగం అయినటువంటి జూలూరుపాడు మండల రైతాంగానికి చుక్కనీరు రాకుండా రైతులు ను అవమానపరిచేలా చేస్తుందని ఆయన ఆరోపించారు ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు కూడా ఇంతవరకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పునరాలోచించి సీతారామ ప్రాజెక్టు నీటిని మండల రైతాంగానికి సమర్థవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కాలువలో పిల్ల కాలువలను ఏర్పాటు చేసి ప్రతి ఎకరాకు సాగునిరుఅందెలాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు రైతులతో ఆందోళన నిర్వహించి సీతారామ ప్రాజెక్ట్ నీరు జూలూరుపాడు రైతాంగానికి నీళ్లు వచ్చేంతవరకు పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాజీ ఎంపీటీసీ భానొత్ ఈశ్వర్ నాయకులు వి చందర్ రావు గార్లపాటి వెంకట్ గడిదేశి కనకరత్నం జల్లిక రాధాకృష్ణ రాచకొండ కోటేశ్వరరావు, బోడ అభి మిత్ర, బొల్లి లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

**కొత్తగూడెం,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీస్ అధికారి సతీష్ కుమార్ సూచనలతో పాల్వంచ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ



కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, బిక్షం, రాఘవ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# అటవీ సంరక్షణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

- భద్రాద్రి జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్
- పోడు పేరుతో కొత్తగా అడవిని నరికితే ప్రభుత్వ పథకాలు కట్
- అటవీ జంతువులను వేటాడిన పట్టిన క్రిమినల్ కేసులు నమోదు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోడు సాగుదారులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని. రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 శాతం భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంకా కొంతమంది చెట్లను నరుకుతూ పోడు వ్యవసాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలా ఎవరైనా చేస్తే వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా తొలగించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారి డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని చంద్రుగొండ రేంజ్ కార్యాలయంలో డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తయిందన్నారు. ఇక మీదట పోడు పేరుతో ఎవరైనా చెట్లను నరికిన, అడవిని ధ్వంసం చేసిన అట్టివారిపై క్రిమినల్ కేసులతో పాటు వారి పేరుపై ఉన్న భూములను స్వాధీనం చేసుకోని ప్రభుత్వం అందించే రైతుబంధు, ఉచిత కరెంటు కలెక్షన్ తొలగించడం తోపాటు ప్రభుత్వ పథకాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అడవికి ఆనుకొని ఉన్న పోడు భూముల వద్ద కందకం పనులు (ట్రెంచ్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రెంచ్ నిర్వహించిన తర్వాత బ్యాంబో, టేక్ , సుగంధ ద్రవ్యాల చెట్లు, మారుతి జాతి చెట్లను పెంచడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, వాచర్లు, అటవీ బౌండరీలో పర్యవేక్షిస్తూ అడవిని సంరక్షించాల్సిన బాధ్యత వారిపై కూడా ఉందన్నారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే వారి పైన కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వేసవికాలంలో చెరువులు, కుంటల, వద్దకు అటవీ జంతువులు మంచినీటిని తాగేందుకు వస్తుంటాయని వాటిని కూడా అధికారులు




ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎవరైనా అడవి జంతువుల కోసం కరెంటు ఉచ్చులు బిగిస్తే అట్టి వారిపై క్రిమినల్ కేసులతో పాటు ప్రభుత్వ పథకాలను తొలగించడం జరుగుతుందన్నారు. అడవిని మరింత అభివృద్ధి చేందుకు ఈ వేసవికాలంలో అడవిలో దొరికే మారుజాతి వృక్షాల నుంచి దొరికే సీడ్స్ ని సిబ్బంది సేకరిస్తున్నారని వాటిని సేకరించిన అనంతరం నర్సరీలో మొక్కలు పెంపకం చేపట్టి తిరిగి అడవిలోనే మొక్కలను వేసే ప్రణాళిక సిద్ధం చేస్తునట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బ్యాంబో వినియోగం విపరీతంగా పెరిగిందని. ప్రతి ఒక్కరు ఇంటి అవసరాలకు టూరిజం ప్లాట్ లకు బ్యాంబో ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా బ్యాంబోను పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతం దండకారణ్యం కావడంతో పర్యాటకులకు ఇది అహ్లాదకరమైన ప్రాంతమన్నారు. దీనిని గ్రీన్ పార్కుల తయారుచేసి టూరిజం హబ్ గా మారుస్తామన్నారు. కిన్నెరసాని లో పర్యాటకుల కోసం బోటింగ్, ట్రెక్కింగ్, రిసార్ట్, సౌకర్యాలు కల్పించేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రేంజ్ పరిధిలోని చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాల్లో అటవీ ప్లాంటేషన్, సీడ్ సేకరణ, బ్యాంబో కటింగ్ పనులను, ట్రెంచ్ పనులను, వాచ్ టవర్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎఫ్.డీ.ఓ కోటేశ్వరరావు, ఎఫ్.ఆర్.ఓ సిహెచ్ ఎల్లయ్య, బీట్, సెక్షన్, ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.








# రైతులకు అందుబాటులో ఉండటమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**



పాల్వంచ సొసైటీ ద్వారా 5 కొనుగోలు కేంద్రాలు సిద్ధం కొత్వారైతులకు అందుబాటులో వుంది, వారికి సేవ చేయడమే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం పనిచేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోలుకు పాల్వంచ సొసైటీ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు 17 తేమ శాతం మించకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా బుక్, భూమికి సంబందించిన పత్రాలు తీసుకురావాలన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, వ్యవసాయ శాఖాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, వడ్డీ రాయితీని పొందాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి శి శంభోశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన రెడ్డి, నిమ్మల సువర్ణ, తినిపీ లు సత్యం, సుజాత, శాంతి, సొసైటీ సీఈవో బి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మీ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీఎస్ఓ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 10 – ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫైనల్ లెవెల్ ఫలితాల్లో ప్రతిభను చాటారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 96 మంది విద్యార్థులు విజయం సాధించి పాఠశాల పేరు ప్రముఖంగా నిలిపారు.శ్రీ చైతన్య స్కూల్లో 6వ తరగతి చదువుతున్న కోనికశ్రీ గ్రాండ్ ప్రైజ్గా ల్యాప్టాప్, ఏడవ తరగతి విద్యార్థి రిషిత ఫస్ట్ ప్రైజ్గా టాబ్లెట్ గెలుచుకుంది. అదనంగా ఒక ద్వితీయ బహుమతి, రెండు తృతీయ బహుమతులు, రెండు నాలుగవ బహుమతులు, ఒక ఐదవ బహుమతిని ఇతర విద్యార్థులు అందుకున్నారు. మిగతా విజేతలు మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నారు.విజేతలైన విద్యార్థులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరాచారి బహుమతులతో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జయప్రకాశ్, హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు, సీఈ ఇన్చార్జ్ నాగబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడే ఫైనల్స్...

**- హోరాహోరీగా భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియర్ లీగ్...**

**- ఫైనల్‌కు చేరిన రుద్రా11.. మిఠాయిపొట్లం...**

**- మ్యాన్ఆఫ్‌ది మ్యాచ్‌గా రాసమల్ల సురేష్**

కొత్తగూడెం, ఏప్రిల్ 10 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఉన్న ప్రకాశం స్టేడియంలో ఈ నెల 2వ తేదీ నుంచి రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా... దిగ్విజయంగా జరుగుతోంది. శుక్రవారం జరిగే ఫైనల్స్‌తో ఈ పోటీలు ముగియనున్నాయి. క్రీడాకారులంతా పోటాపోటీగా పాల్గొని తమ సత్తా చాటారు. ఇన్ని రోజులుగా జరిగిన పోటీల్లో పాల్గొన్న జట్లలో ఒకదానిపై ఒకటి గెలుచుకుంటూ చివరికి ఫైనల్స్‌కు రెండు టీమ్‌లు తలపడేందుకు అర్హత సాధించాయి. శుక్రవారం జరిగే ఫైనల్స్‌లో ఏ జట్టు గెలుస్తుందో అంటూ అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ప్రకాశం స్టేడియంలో గురువారం సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. రుద్రా 11 వర్సెస్ రాజ్ రైడర్స్ మధ్య మ్యాచ్ సాగగా ముందుగా బ్యాటింగ్ చేసిన రాజ్ రైడర్స్ 18 ఓవర్లలో, ఆరు వికెట్లు నష్టానికి 170 పరుగులు



తీసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన రుద్ర 11 జట్టు 16 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 173 పరుగులు తీసి విజయం సాధించింది. అదే విధంగా రుద్ర11 జట్టులో రాసమల్ల సురేష్ 32 బంతులకు 59 పరుగులు తీసి ముఖ్య పాత్ర పోషించాడు. నరేష్ రుద్ర 24 బంతులకు 45 పరుగులు చేశారు. ఇద్దరు ఓపెన్ దిగి మంచి ఫార్ట్‌నర్స్ చేశారు. మంచి ప్రతిబ కనపర్చిన రాసమల్ల సురేష్‌కు మ్యానాఫ్‌ది మ్యాచ్‌గా ప్రకటించారు. టీ షర్ట్‌ను బహుమానం అందించారు. ఎస్‌బీ సీఐలు నాగరాజు, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ఆర్ఎస్సైలు ఓం ప్రకాష్,రామకృష్ణ, ఆర్గనైజర్ రాజు, లింగేష్‌లు బహుమతి అందించారు. ఫైనల్స్ శుక్రవారం మద్యాహ్నాం ఒంటిగంట నుంచి జరగనుంది. రుద్రం 11 వర్సెస్ మిఠాయి పొట్లం జట్లు తలపడనున్నాయి. 20 ఓవర్లను కేటాయించారు.




## ఏకేఆర్‌లో విజయవంతమైన వైద్య శిబిరం

**- ఉచిత ఓపి రక్త పరీక్షలు ఎక్స్రే**

మధిర ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



మధిర పట్టణంలోని ఏకేఆర్(కొండల్ రావు) మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం నిర్వహించిన ..ఎముకలు కీళ్లవ్యాధుల..ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. విజయవాడకు చెందిన స్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత ప్రముఖ ఆర్థోపెడిషియన్ డా. అవినాష్ ( ఏంఎస్ ఆర్థో) నేతృత్వంలో శిబిరానికి వచ్చిన సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. కీళ్లు,కండరాల వ్యాధులు, మెడ నొప్పి మోకాల నొప్పి వెన్నుపూస వ్యాధులు, కీళ్ల మార్పిడి మొదలైన వ్యాధులకు సంబంధించిన మధ్య వయస్కులు, వృద్ధులు మహిళలు శిబిరానికి రాగా, వారిని పరీక్షించి ఉచితంగా అవసరమైన రక్త పరీక్షలు చేసి, ఎక్స్రే లను తీశారు. శిబిరానికి వచ్చిన వారికి తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏకేఆర్ ఆస్పత్రి అధినేత డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ, మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తమ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చడం జరిగిందని, త్వరలోనే ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సేవా దృక్పథంతో ప్రజలకు వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆసుపత్రి లో ఉచిత వైద్య వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఈ శిబిరంలో తమ వంతు సేవలను అందించే అవకాశం కల్పించడం గర్వంగా ఉందని స్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అవినాష్(ఎమ్మెస్ అర్థో), డాక్టర్ జాఫర్(ఆర్థో),సంపత్ కుమార్ (ఎం ఎస్) పిఆర్వోలు రాజరత్నం రషీద్ సుధాకర్,చావా వేణు, ఏ కే ఆర్ హాస్పిటల్ డా. శ్రీలేఖ (ఫిజియోథెరపిస్ట్) సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులో జరుగుతున్న జాప్యాని నివారించాలి..



బోనకల్, ప్రభాతవార్త :


గురుకుల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించటంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి ప్రతి నెల మొదటి తేదీన జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ కోరారు. గురువారం నాడు జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులకు ప్రతినెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని జీతాలు ఆలస్యం కావడం వలన హోం లోన్ వ్యక్తిగత రుణాలు ఉన్న ఉపాధ్యాయుల సిబిల్ స్కోర్ దెబ్బతింటుందని ఉపాధ్యాయులు లోన్ పొందే అవకాశాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. మండల పరిషత్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు లాగానే గురుకుల ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాల సమయాన్ని మార్పు చేసి ఉదయం 9 గంటలకు పాఠశాల ప్రారంభమై విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలని, క్యాడర్ మార్పు అయిన కొంతమంది ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి మొదటి తేదీన జీతాలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి. చిన రంగారావు, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఎన్ వెంకటేశ్వర్లు, మండల కోశాధికారి జే .కోటయ్య, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, కే సురేష్ ,అల్వాల నాగేందర్,, నాగ మహేష్,పి. నరసింహారావు ,గంగా భవాని, నరేంద్ర సింహ, హరికృష్ణ, బి. సౌభాగ్యలక్ష్మి, కె నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ మాజీ అధ్యక్షుడికి సతీవియోగం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం, రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డికి సతీవియోగం కలిగింది. శ్రీనివాసరెడ్డి భార్య రమణమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. మధిర మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పంబి సాంబశివరావు రమణమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రమణమ్మ మృతికి మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావు, ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రతాపరెడ్డి, నన్నపనేని రామారావు, గోవర్ధన్‌రెడ్డి, ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, సగ్గుర్తి కిషోర్‌బాబు, తోటపల్లి బాలరాజు, దేవరకొండ రవికుమార్, భాస్కర్‌రావు తదితరులు సంతాపం తెలిపారు.



## మొగిలిపువ్వు రమేష్ బాబును పరామర్శించిన దయానంద్

పెనుబల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



పెనుబల్లి మండలం, వి.యం బంజర్ గ్రామంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉప్పలచెలక గ్రామానికి చెందిన మొగిలిపువ్వు రమేష్ బాబు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయ కులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి



ఎర్రుపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మండలంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన కరెంట్‌ను అందించేందుకు కృషిచేయటం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ అనూష తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి సూచనలతో పెద్దగోపరం గ్రామంలో రూ.ఏడులక్షల వ్యయంతో 35విద్యుత్ స్తంభాలతోపాటు కొత్త లైన్లను వేశారు. మారుమూల గ్రామాలతోసహా అన్ని గ్రామపంచాయతీల పరిధిలో కొత్త కరెంట్ స్తంభాలు, లైన్లు ఏర్పాటుచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు యన్నం వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్కడ పైసలిస్తేనే ఫైలు కదిలేది..!!?

-సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా..
-అన్నీ తానై చక్రం తిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్
-సంతకానికే పరిమితమైన సబ్ రిజిస్ట్రార్..
-కసరత్తుంతా సారు కనుసన్నల్లోనే...
-బేరం కుదిరితేనే ఫైలు కదిలేది.. లేకుంటే గంటలు, రోజులు తిరగాల్సిందే..
-కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లదే హవా..
-నేరుగా వెళితే కొర్రీలు పెడుతున్న వైనం
-ఏజెంట్ కోడ్ ఉంటే పరుగులు పెడుతున్న ఫైళ్లు



**కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :**

అక్కడ అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా అమ్యామ్యాలకోసం కొర్రీలు పెట్టడం ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్య. ఏ హోదాలో వచ్చిన వ్యక్తిని ఎంత వసూలు చేయాలో నిర్ణయించడంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సార్ ది ప్రత్యేక శైలి. నిరక్ష రాస్యులు కార్యాలయంకు వస్తే వారి వేషధారణ, హావభావాలు చూసి వారి వద్ద ఎంత పిండవచ్చో, అదే సూటుబూటు వేసుకుని వస్తే వారి దగ్గర ఎంత లాగవచ్చో ఈయనకు ఈయనే



సాటి. ఒకవేళ అడిగినంత ముట్టచెప్పలేదో ఇక ఆ ఫైలు బూజు పట్టాల్సిందే...తిరిగితిరిగి చెప్పులు అరగాల్సిందే...అంటే కార్యాలయానికి వచ్చే వారు ఏదో రకంగా సారుతో రాజీకి రావాల్సిందే...కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రభాతవార్త అందిస్తున్న విశ్లేషణాత్మక కథనం..

**-అమలు కాని సిటిజన్ చార్ట్..**

ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏపని ఎన్ని రోజులలో పూర్తవుతుందనేది స్పష్టంగా ప్రతి ఒక్కరికీ తెలిసే విధంగా సిటిజన్ చార్ట్ అమలు చేస్తుంది. అందులో కంప్యూటరైజ్డ్ ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీ చేయడానికి గంట సమయం, ఈసీ నకలు మ్యాన్యువల్ ఇచ్చేందుకు 24గంటల సమయం, పెళ్లి రిజిస్ట్రేషన్ కోసం గంట ఇలా ప్రతి పనికి ఎంత సమయంలో పని పూర్తిచేయాలో వివరంగా పేర్కొంది. అయితే ఇక్కడ అదేమీ అమలైనట్లు దాఖలాలు కనిపించక పోవడం విచారకరం. అదనంగా ముడుపులు ముడితేనే పని జరిగేది..ఫైలు కదిలేది.

**-డాక్యుమెంట్ రైటర్లదే తుదినిర్ణయం..**

కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మాటునే నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని డాక్యుమెంట్ రైటర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం ఇక్కడ ప్రత్యేకత. కార్యాలయంలో పనికోసం నేరుగా వెళితే అదిలేదు, ఇదిలేదు అని కొర్రీలు పెడుతున్న జూనియర్ అసిస్టెంట్, సబ్ రిజిస్ట్రార్లు..డాక్యుమెంట్ రైటర్ల నుంచి ఫైలు కార్యాలయానికి వస్తే కాసుల పంట పండినట్లే..ఇక ఆఫైలుకు ఎక్కడా బ్రేకులు పడకుండా రిజిస్ట్రేషన్ కావడం ఇక్కడ ప్రత్యేకత. డాక్యుమెంట్ రైటర్లు తయారు చేసే ఫైలుకు సంబంధించిన ఏ విషయంతో వారికి సంబంధంలేదు..ఫలానా రైటర్ నుంచి ఫైలు వచ్చిందంటే సిబ్బందికి కాసుల పంటే.

**-అన్నీ తానై చక్రంతిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్**

కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పనిమీద వస్తే ముందుగా జూనియర్ అసిస్టెంట్ ను కలిస్తేనే పని పూర్తవుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్ రైటర్లు, సిబ్బంది పరస్పర అంగీకారంతోనే ఈదందా కొనసాగుతున్నట్లు కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు చేసే హడావిడి చూస్తేనే తేటతెల్లమవుతుంది.

# బియ్యం దిగుమతుల్లో తాటిపూడి గౌడాన్‌లో అంతా వారి ఇష్టం

పర్యవేక్షణ చేయాల్సిన అధికారి రూమ్‌లో పరిమితం
అంతా ప్రైవేటు వ్యక్తి ఇష్టారాజ్యం



**వైరారూరల్,ఏప్రిల్09,ప్రభాతవార్త:**


వైరా మండలం తాటిపూడి వద్ద ఉన్న గౌడాన్‌లో అంతా మాయ ప్రపంచాన్ని తలపిస్తుంది. ఎలాంటి నిబంధనలు పట్టించుకోకుండా అక్కడ ఉన్న ఓ ప్రైవేటు వ్యక్తి గౌడాన్ పర్యవేక్షించాల్సిన మరో అధికారి వారి ఇష్టానుసారంగా బియ్యం దిగుమతులను కొనసాగిస్తున్నారు. మిల్లర్ల వదనద నుండి ప్రభుత్వం దింపుకునే బియ్యం పట్ల ఇష్టానుసారంగా లారీల ఎలాంటి తనిఖీ లేకుండా నేరుగా గౌడాన్‌లోనే దించుతున్నారు. ఇద్దరు వ్యక్తులు మిల్లర్లతో కుమ్మక్కై లారీల ద్వారా మిల్లర్లు పంపించిన బియ్యాన్ని దించుకోవడంతో చేతివాటం చూపిస్తున్నారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ప్రభుత్వం మిల్లర్లకు పెద్ద ఎత్తున నాణ్యతతో కూడిన ధాన్యం సరఫరా చేసింది. ఇప్పుడు ప్రస్తుతం మిల్లర్లు ఆ ధాన్యాన్ని మిల్లాడిచ్చి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బియ్యం పట్టినాణ్యతతో అందించాలి. కాని కొంతమంది మిల్లర్లు వైరా మండలం తాటిపూడి వద్ద ఉన్న గౌడాన్‌లో ఉన్న కొందరితో లోపకారిక ఒప్పందంతోనే నాణ్యతలేని బియ్యం తెంచుకుంటున్నారని దానికి ఎలాంటి తనిఖీలు చేయకపోవడమే నిదర్శనం. ఉదయం నుండి సాయంత్రం వరకు వచ్చిన లారీలు నుండి బియ్యం నేరుగా దించి గౌడాన్‌లో పెడుతున్నారే తప్ప వచ్చిన లారీల బియ్యాన్ని దింపకుండా పరిశీలించకుండానే దింపుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు కనుచూపు మేరకు వారు కనిపించడం లేదు. లారీల్లో బియ్యం దింపుతుంటే అక్కడ ఉండాల్సిన ప్రైవేటు వ్యక్తి ఓ బాధ్యత గల ప్రభుత్వ అధికారి రూములో చెట్టాపట్టాలు వేసుకొని ఎంజాయ్‌చేస్తున్నారు. ఇప్పటికైనా తాటిపూడి గౌడాన్ వదనద దిగుతున్న బియ్యం విషయంలో పెద్ద ఎత్తున కుంభకోణం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు గౌడాన్‌లో ఉన్న వ్యక్తులు మిల్లర్‌తో పెట్టుకున్న లోపకారిక ఒప్పందాలపై ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

# సిసి రోడ్ల నిధులు మాయం చేసిన అధికారులు !?

-రెండు లక్షల కు పైగా నిధులు మింగేసినట్లు బాధితుడు ఆరోపణ
-ఏండ్లు గడుస్తున్న న్యాయం జరగట్లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనం
-ఆలస్యంగా వెలుగులోనికివచ్చిన ఘటన

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

సిసి రోడ్ల నిధులు రెండు లక్షలకు పైగా మాయమైన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయితీ పరిధిలో ఎంపీపీ, . ఎస్ ఎఫ్ సి గ్రాంట్ నుండి రెండు రోడ్లకు గాను.421550/ రూపాయల నిధులతో రెండు సీసీ రోడ్లు పోసేందుకు గ్రామపంచాయతీ తీర్మానం గండారపు సీతారాములకు అనే వ్యక్తికి ఇవ్వగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అధికారుల సమక్షంలో గోదావరి ఇసుక సాగర్ సిమెంట్తో సిసి రోడ్లు పోసిన సీతారాములకు ఒక రోడ్డు బిల్లు కాగా మిగిలిన బిల్లు కోసం కార్యాలయాలు, చుట్టూ మరియు అధికారు లవద్దకు కొన్ని సంవత్సరాల నుండి ప్రదక్షిణలు చేసిన అదుగో వస్తాయి ఇదిగో వస్తాయంటూ ఏండ్లు గడుపుతున్నారే తప్ప బిల్లు చేయకపోవడంతో సీతారాములు లోతుగా వెళ్లి మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించగా అందులో ఒక్క రోడ్డు ఉన్నట్లు గుర్తించిన బాధితుడు సంబంధిత అధికారులతో పలుమార్లు బిల్లు కోసం ప్రాదేవీ పడిన కనికరం చూపని ఆ అధికారులు కొందరు రాజకీయ నాయకులు సహకారంతో కాజేసినట్లు తెలుసుకున్న బాధితుడు ప్రభాతవార్త ముందు తన గోడును వెల్లబోసుకున్నాడు బాధితులు తెలిపిన వివరాలు.... రే పిల్లవాడ గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీపీ ఎస్ ఎఫ్ సి గ్రాండ్ ద్వారా రెండు రోడ్లు మంజూరు కాగా 1 గండారపు నాగేశ్వరరావు ఇంటి నుండి గండారపు వెంకటేశ్వర్ల ఇంటి వరకు సిసి రోడ్డు గాను 2 15000/ రెండవ రోడ్డు.... తూరుపాక



అక్కులయ్య ఇంటి నుండి అట్ల వెంకటేశ్వర్లు ఇంటి వరకు సిసి రోడ్డుకు 206550 / అంచినాతో రెండు రోడ్ల నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన గండారపు సీతారాములు అనే పేరుపై ది 16/02/2023 నా గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వడంతో సీతారాములు అప్పులు చేసి మరి సంబంధిత అధికారుల సమక్షంలో నాణ్యతతో కూడిన సిసి రోడ్లను పూసి నట్లు తెలిపాడు దీంతో గత సంవత్సరం క్రితం ఒక రోడ్డుకు గాను 181000/ రూపాయలు బిల్లు రావడంతో మిగిలిన రోడ్డు బిల్లు కోసం ఏండ్లు గడుస్తున్న రాకపోవడంతో అనుమానం వచ్చి మండల పరిషత్ లో పరిశీలించిగా తన పేరుపై ఒకే రోడ్డు ఉన్నట్లు కనిపిస్తుందన్నారు మిగిలిన రోడ్డు నిధులు రెండు లక్షల రూపాయలు బిల్లును అధికారులు. రాజకీయ నాయకులు. పర్సంటేజ్లు వంకతో ఒక నాయకుడు పేరున చేసుకున్నారని అనుమానం ఉందని తెలిపారు జిల్లా అధికారులు స్పందించి మాయమైన రెండు లక్షల రూపాయల సిసి రోడ్ల బిల్లలు ఇప్పించాలని సీతారాములు వేడుకున్నాడు

**-వర్క్ ఇన్స్పెక్టర్‌కు లంచంగా 50 వేలకు పైగా ముట్ట చెప్పిన కనికరం లేదాయి**

**-బాధితుడు గండారపు సీతారాములు**

చదువురాని నన్ను అమాయకుని చేసి లంచంగా 50,000 ఇస్తే వారంలో బిల్లు చేయిస్తామని నమ్మించి నన్ను మానసిక ఒత్తిడికి గురిచేసి అప్పులు చేసి మరి సిసి రోడ్లు పోసి ఇన్స్పెక్టర్ లంచం ఇచ్చేందుకు డబ్బు లేకపోవడం చంద్రుగొండ ప్రధాన సెంటర్లోనే ఓ వ్యాపారి ఖాతా నుండి వర్క్ ఇన్స్పెక్టర్ అకౌంట్ కి 25 వేల రూపాయలు వేయడం జరిగిందన్నారు మరికొంత నగదును సారు చెప్పిన చోటల్లా ఇచ్చాను అన్నారు మొత్తం లంచాలుగా 50 వేలకు పైగానే ఇచ్చానని కన్నీటి పర్యంతమైనాడు కొంచెమైనా కనికరం



లేకుండా బిల్లులు మింగేయడంతో నా భార్య మానసికంగా మంచానికి పరిమితం కాక చేసేదేమీ లేదు అప్పులు తీర్చేందుకు తనకున్న ఎకరాన్ని అమ్మేందుకు సిద్ధమైన నాన్నని ఆవేదన వ్యక్తం వేసినారు.

**-మాయమైన సిసి రోడ్డు నిధులపై ఏఈ శ్రీనివాసరావు నీ వివరణ కోరగా...**

ఆశ్చర్యకరమైన ని జాలు వెలుగులోనికి వస్తున్నాయి.సిసి రోడ్లు పోసే సమయంలో తనకు రోడ్డు ప్రమాదంలో గా యాలు కావడంతో ఫీల్డ్ కి రాకపోవడంతో పూర్తి సమాచారం లేదు అంటూ సీసీ రోడ్లు అయితే పోసినట్లు ఉంది అంటూనే పూర్తి వివరాలు మా వర్క్ ఇన్స్పెక్టర్ ని అడిగి చెప్తా అంటూ మాట దాటేశారు వర్క్ ఇన్స్పెక్టర్ టి శ్రీనివాసరావుని ప్రభాతవార్త ఆర తీయగా పొంతనలేని సమాధానం చెప్పుకుంటూ అసలు రోడ్డు పోయలేదు ఒకవేళ పూసినవి అవి మాయ కావు అంటూ ఐటీడీఏ లేక ఎన్ఆర్జిఎస్ నిధులతో పోసి ఉంటారు అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్న తీరు చూస్తే నిజంగానే నిధులు మాయమైనట్లు తెలుస్తుంది జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కూర్చున్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో శాస్త్రోక్తంగా ఊంజల్‌సేవ



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఊంజల్ సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. మార్చి 30వ తేదీ నుంచి భద్రాద్రి దేవస్థానంలో ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో అర్చకస్వాములు గురువారం శ్రీస్వామి వారికి ఊంజల్ ఉత్సవాన్ని నిర్వహించారు. దేవస్థానం ఆవరణంలోని భద్రుని సన్నిధిలో ఉదయం అభిషేకం, ఛతుఃస్థానార్చన నిర్వహించగా సాయంత్రం శ్రీస్వామి వారి అంతరాలయంలో మూలవరులకు ప్రత్యేక పూజలు చేసి ఉత్సవమూర్తులలోకి శ్రీస్వామి వారిని ఆవాహనం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలకరించిన పల్లకీలో ఆశీనులను చేసి మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఉయ్యాలలో ఆశీనులను చేశారు. ఆహ్లాద వాతావరణంలో ఊంజల్ ఉత్సవం (ఉయ్యాల సేవ) వైభవోపేతంగా నిర్వహించారు. వేదపండితులు, అర్చకస్వాముల వేదగీతాలకు భక్తుల తన్మయత్వంతో ముగ్ధులయ్యారు. అదేవిధంగా తిరువీధి సేవలో భాగంగా శ్రీస్వామి వారి సింహవాహన సేవ ఆశీనులను భక్తుల వద్దకు తీసుకుని వెళ్ళారు. సింహావాహనం ఆశీనులు అయిన సీతారామలక్ష్మణులను చూసిన భక్తజనం హారతులు, పుష్ప,ఫలాలను సమర్పించి నీరాజనం పలికారు. కాగా నేడు శ్రీస్వామి వారి సన్నిధిలో వసంతోత్సవం జరగనుంది.





# వారం లోగా మామిడి విక్రయాలకు తాత్కాలిక మార్కెట్

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## మామిడి కొనుగోలుదారుల,

## అమ్మకందార్ల సమావేశంలో కలెక్టర్

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిఖమ్మం ఏప్రిల్ 10*

మామిడిపండ్ల క్రయవిక్రయాల కోసం రైతులకు మేలు జరిగే విధంగా తాత్కాలిక మార్కెట్ ను వారం రోజుల్లోగా ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మామిడి రైతులు కొనుగోలుదారులకు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం మామిడిపండ్ల సీజన్లో రైతులు మధ్యవర్తులకు



విక్రయించుకోవడం తద్వారా మార్కెటింగ్ జరుగుతోందని దీనివల్ల రైతులకు లాభాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గిస్తూ రైతులే నేరుగా మామిడి పండ్లు విక్రయించుకుంటే మరింత లాభం చేకూరుతుందని ఆ విధంగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. గురువారం ఖమ్మం లోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మామిడిపండ్ల రైతులు కొనుగోలుదారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.



ఈ సందర్భంగా మామిడి పంటకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోతుల నివారణ సస్యరక్షణ చర్యలు తదితర అంశాలతో కూడిన బ్రోచర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసేంద్రీయ పద్దతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని అన్నారుప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని, అన్నారు . నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెళుతుందని తెలిపారు.అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, అమెరికా వంటి దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, హరిత విప్లవం తర్వాత దేశం ఆహార స్వాలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు.మార్కెట్ లో రైతులకు మంచి రేటు అందించాలని, రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, రైతు ఒత్తిడితో తన పంట అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రి వర్యులతో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ , పేర్కొన్నారు.ప్రతి నెలా జిల్లాలో రైతు సదస్సులు పొలాల్లో పెట్టుకోవాలని, బాగా పంటలు పండిస్తున్న రైతుల దగ్గరకు ఇతర రైతులను తీసుకుని వెళ్తున్నామని అన్నారు.మార్కెటింగ్ కోతులు నివారణ తదితర అంశాలను రైతులు కలెక్టర్ దృష్టికి తేగా వాటిని నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, హార్టికల్చర్ జెడి బాబు, ఆపేడ మేనేజర్ నాయుడు, యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు, నగేష్, విష్ణు, అపర్ణ, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ

## లంబాడోళ్ల రాందాస్ గా గుర్తింపు

## వర్ధంతి సభలో బాగంరజబ్ అలీకి

## ఘన నివాళి

*రఘునాధపాలెం ఏప్రిల్ 10 ప్రభాత వార్త*

సుదీర్ఘ కాలం శాసన సభ్యునిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహ్మద్ రజాబ్ అలీ చిరస్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల మదిలో నిలిచిపోయారన్నారు. మహ్మద్ రజబ్ అలీ 29వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో వారి స్వగ్రామం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రజబ్లీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం నుంచి పాపటపల్లి వరకు సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహ్మద్ రజబ్లీ, మాజీ సర్పంచ్, సిపిఐ నాయకులు కూరాకుల నర్సయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో బాగం మాట్లాడుతూ.. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలి నాళ్లలో ఉర్దూ తెలుగు అనువాదకునిగా పనిచేశారన్నారు. తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. ఖమ్మంజిల్లాలో జరిగిన ఆంధ్ర మహాసభ



రైతాంగ ఉద్యమంలో, బండి పట్టాల ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర ఏళ్ల పాటు రజబ్ అలీ జైలు జీవితం గడిపారన్నారు. ఖమ్మం నియోజక వర్గం నుండి రెండు సార్లు, సుజాతనగర్ నియోజక వర్గం నుంచి నాలుగు సార్లు శాసన సభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందరన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ల రాందాస్ గా పిలుచుకునే వారని హేమంతరావు గుర్తు చేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రజబ్ అలీకి మనమిచ్చే సరైన నివాళి అన్నారు. ఇదే గ్రామానికి చెందిన కూరాకుల నర్సయ్య రజబ్ అలీ అనుచరునిగా, గ్రామానికి సర్పంచ్ అనేక ఏళ్లు పనిచేసి ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మోలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, అజ్మీర రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు. సిహెచ్ సీతామహాలక్ష్మి ్మ, గాదె లక్ష్మి ్మ నారాయణ, యానాలి సాంబశివారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ప్రొద్దుటూరి వెంకటరెడ్డి, జూలా వెంకటేశ్వర్లు, బోడా వీరన్న, రజబ్లీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

## సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పేదలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన అంశం అని అన్నారు . ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. రాష్టంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ , కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలకు ఉక్కు సంకల్పంతో ప్రయత్నిస్తోంది తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తోందన్నారు.వారి నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. పేద ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు . వచ్చే 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్ దివ్య శంకర్ నాయక్, ఏలూరి రజినీ, బిక్కసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తడితరులు పాల్గొన్నారు.

# నగరంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు

*క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 10 ప్రభాత వార్త :*

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు గురువారం నగరంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బాణాల శ్రీనివాసులు పర్యవేక్షణలో మైనర్ డ్రైవింగ్ వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు, కళాశాల విద్యాలయాల్లో విద్యార్థుల వ్యాసాలు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలకు శ్రీకారం చుట్టారు, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి దిద్దుబాటుకు చర్యలు తీసుకున్నారు, వాహనాల తనిఖీల్లో భాగంగా ర్యాష్ డ్రైవింగ్ మైనర్ల బైకులు కార్లు నడుపుతూ పట్టుపడుతున్న వారి వివరాలను తెలియజేశారు, గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే జరిమానా వేసి తల్లిదండ్రులకి కౌన్సిలర్ మిర్చి పంపించడం జరిగింది, రాబోవు రోజుల్లో డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి వారితో పాటు వారు తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరపరచడం జరుగుతుందని వివరించారు, తద్వారా న్యాయస్థానం శిక్ష జరిమానా విధించే అవకాశం ఉన్నందువల్ల తల్లిదండ్రులు మహిళలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు, కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సామాజిక సంస్థఇచ్చిన సైలెన్సులను మార్పు చేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమరుస్తున్నారని పేర్కొన్నారు, పాదచారులను భయభ్రాంతును కలిగించే విధంగా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, హార్నలను సైతం అదే తరహా లో అమరుస్తూ వారి ఆట కట్టించేందుకు దృష్టి సారించి నిబంధనలో ప్రకారం చర్యలకు శ్రీకారం చుట్టారు, లైసెన్స్ నంబర్ ప్లేట్ నంబర్ లేని నెంబర్ ట్యాంపరింగ్ కలిగిన నెంబర్ తుడిచి వేసిన వాహనాలను గుర్తించి తనిఖీరా అనంతరం పట్టుబడిన వాహనాలపై ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేస్తున్నామని వెల్లడించారు,

## పేదవాడికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:



మండలం లోని మిట్టగూడెం గ్రామపంచాయితీ లోని రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతీ పేదవాడు ముడుపుటల కడుపు నిండా అన్నం తినేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఉచితం గా సన్నబియ్యం అందజేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ ,ఎంపీడీఓ వరప్రసాద్,ఎమ్ఈవో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:




అశ్వాపురం మండలం, మిట్టగూడెం గ్రామపంచాయితీ లో ఏర్పాటుచేసిన అశ్వాపురం మండలానికి చెందిన 19మంది లబ్ధిదారులకు 19,02204/ లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అని రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు ప్రజలకు చేరుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### - ఎంఈఓ గడ్డం మంజుల

కరకగూడెం, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెంచేలా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు కావలసిన యూనిఫాం క్లాత్ ను పాఠశాలల వారీగా పంపిణీ చేశారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి టైలర్లతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ అవసరం అయ్యే యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, మండల సమైక్య ఏపీఎం సిసిలిస్, స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 10:



ఎంపిడివో సునీల్ కుమార్.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెంచేలా కృషి చేయాలని ఎంపిడివో సునీల్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు కావలసిన యూనిఫాం క్లాత్ ను పాఠశాలల వారీగా పంపిణీ చేశారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి టైలర్లతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ అవసరం అయ్యే యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ గోపాల్,రమణ, విజయలక్ష్మి,ఐకెపి ఎపిఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యం చేయడంకోసమే యాత్ర

### - బీజేపీ కుట్రలను ప్రజలందరికీ తెలియజేయాలి

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ త్యాగాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయడంకోసమే జైబాపూ జైభీం జైసంవిధాన్ యాత్రను ప్రారంభించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశరాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలందరికి తెలియాజేయాలన్నారు. ప్రతిపట్టణం, గ్రామంలో యాత్రను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేని పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:



నేడు పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత బూర్గంపాడు మండలంలో ఉదయం 10గంటలకు బీటీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించనున్నారు. మణుగూరు మండలంలో మధ్యాహ్నం 12గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా మండలంలోని రామానుజవరం, పగిడేరు గ్రామాల్లో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అనంతరం పినపాక మండలంలో మధ్యాహ్నం 3గంటలకు బీటీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు.




## మున్నూరు కాపు సింహగర్జన సభ



అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:

మండల పరిధిలోని మొండికుంటలో అశ్వాపురం మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశం లో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి వల్లాల ప్రసాదరావు మాట్లాడుతూ మే నెలలో నిర్వహించబోతున్న మున్నూరుకాపు సంఘం సింహగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అశ్వాపురం మండలం నుండి పెద్ద ఎత్తున కాపు సంఘం నాయకులు సభకు హాజరు అయ్యేలా చూడాలని స్థానిక సంఘం నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు ,జిల్లా కన్వీనర్ ఆది కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు లంక నరసింహారావు,బెల్లంకొండ రామారావు, బూర్గంపాడు మండల అధ్యక్షులు వారాల వేణు,పినపాక మండల అధ్యక్షులు ఏసుబాబు, కాపుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### - శక్తివంచనలేకుండా సభ విజయవంతానికి కృషిచేయాలి

### - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 09:

ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎలకతుర్తిలో జరిగే బీఆర్ఎస్‌పార్టీ 25వ రజతోత్సవ బహిరంగసభను జయప్రదం చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన ఆపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సభ విజయవంతానికి పార్టీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గ నుంచి పెద్దఎత్తున ఆర్టీసీబస్సులు, కార్లు, ప్రైవేటు వాహనాలలో పెద్దఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలున్న అపరాలను తీసుకోవాలి

**- మణుగూరు సీడీపీవో జయలక్ష్మి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:**



పోషక విలువలు కలిగిన అపరాలను ఆహారంగా తీసుకోవాలని మణుగూరు ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మి అన్నారు. ఆమె గురువారం సమితిసింగారం సెక్టారు పరిధిలోని సమితిసింగారం 1, రిక్షాకాలనీ, సమితిసింగారం 3, సాయినగర్, గుండు సింగారం అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ హైమావతి, పోషన అభియాన్ అధికారి నాగేశ్వరరావు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, సుజాత, అరుణ, సీతామహాలక్ష్మి, యశోధ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలి

**- సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:**




పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, ఎస్.వెంకట్రావు, కొరివి బస్వయ్య, పల్లపు నాగేశ్వరరావు, గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత సోదరుడి నివాసంలో సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు

**పెనుబల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలం, సుబ్బయాగూడెం గ్రామం హరిజనవాడ కాలనీ లో దళిత సోదరుడు రావూరి వెంకటేశ్వరరావు నివాసం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సన్న బియ్యంతో గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దళిత సోదరుల కుటుంబ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి రేషన్ సన్న బియ్యం గురించి గ్రామస్తులు, కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ సన్న బియ్యం అందింస్తున్నందుకు సుబ్బయగూడెం ప్రజలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల, పొంగులేటి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి , సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి ఛైర్మెన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎస్సై పాల్గొన్నారు.



## బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే..

**ఇల్లందు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



ఆర్టిసి బస్టాండ్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అక్కడున్న ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. కార్గో సెంటర్ ను పరిశీలించిన అనంతరం ఇల్లందు నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య, కార్గో పార్సిల్ ఎన్ని వస్తున్నాయి ఎన్ని పంపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి చెప్పారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న షాపుల్లో అమ్ముతున్న ఆహార వస్తువులు నాణ్యతగా ఉండాలని, కాలం చెల్లిన వస్తువులను అమ్మొద్దని హెచ్చరించారు. అదేవిధంగా షాపుల్లో అమ్ముతున్న వస్తువులపై అధిక రేట్లు తీసుకోవద్దని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. అక్కడున్న డ్రింకింగ్ వాటర్, ప్లాట్ ఫామ్ ను పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మర్యాదగా మసులుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, పూనెం సురేందర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## జనక్ ప్రసాద్‌కు సన్మానం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**




ఐఎన్టీయుసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ ను గురువారం ఇల్లందు వచ్చినందున ఏరియా ఐఎన్టీయుసీ సభ్యుడు యండి. షకీర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సెంట్రల్ కమిటీ మెంబర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మున్సిపల్ కార్మికులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:**



పెరిగిన జీతాలకు సంబంధించి 32నెలల ఏరియర్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మణుగూరు మున్సిపల్ కార్మికులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. 2021 జూన్ నుంచి పెరిగిన జీతాలకు సంబంధించి 32నెలల ఏరియర్స్ 2024 ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉందని పెండింగ్‌లో ఉన్న పీఎఫ్‌ను కూడా చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## కార్మికులను కనీస వేతనాల పరిధిలోకి తీసుకురావాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



సింగరేణిలో పని చేస్తున్న లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కనీస వేతనాల పరిధిలోకి తీసుకురావాలని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ షావలి కోరారు. గురువారం ఇల్లందుకు వచ్చిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా కమిటీ ఛైర్మన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకుబ్ షావలి మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణిలో కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలుకు నోచుకోని సింగరేణి వేబ్రిడ్జ్ కోల్ లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న సౌకర్యాలు సదుపాయాలు అమలు చేయించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సింగరేణి చైర్మన్ లతో మాట్లాడి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 47 వేబ్రిడ్జిల వద్ద 1755 కార్మికులకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. 1990లో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి సింగరేణిలో పనిచేస్తున్న సఫాయి ఎడ్లబండ్ల కార్మికులను గుడ్డు రొట్టె తయారు చేసి పీస్ రేట్ అమ్ముకున్న కార్మికులను టింబర్ యార్డు డిఎల్ఆర్ కార్మికులకు జిఓ నెంబర్ 29 దీని ద్వారా ఆనాడు పర్మనెంట్ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కోల్ బెల్ట్ లో ఉన్న మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందు, భూపాలపల్లి, రామగుండం, మంచిర్యాల, చెన్నూరులలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారని, వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సమక్షంలో ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు యాకూబ్ షావలి తెలిపారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఇల్లందు బార్ అసోసియేషన్

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను ఇల్లందు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో జిల్లా జడ్జిని సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ఇల్లందు కోర్టులో అవసరమైన సిబ్బందిని త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడు ఖాసిం, సంయుక్త కార్యదర్శి నవీన్, కోశాధికారి మూడ్ వినోద్ తదితరులు ఉన్నారు.

## పేదలపై పన్నులు.. సంపన్నులకు రాయతీలు

**- కేంద్రంలో మోడీ నయవంచన పాలన**

**- మాస్‌లైన్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దగ్ధం**

దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

పేదలపై పన్నులు పెంచుతూ సంపన్నులకు రాయతీలు ఇస్తూ నరేంద్రమోడీ నయ వంచన పాలన చేస్తున్నారని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము ఆరోపించారు. గురువారం కేంద్ర ప్రభుత్వం పెంచిన చమురు, వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని లింగాలపల్లి, జమేదారుబంజర, గురవాయిగూడెం, పార్కెలగండి, గండుగులపల్లి గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ నరేంద్రమోడీ 11ఏళ్ళుగా సంపన్నులైన కార్పొరేటర్‌లకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై పన్నులు, ధరలు పెంచి వారి వెన్ను విరిస్తున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు, క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గినా ఇక్కడ గ్యాస్, డీజిల్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. మతం మత్తులో తుగ్లక్‌ను మించిన మతిలేని పరిపాలన చేస్తున్నాడని అన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బనం లాంటి



సమస్యలను పట్టించుకోకుండా, వాటిని పరిష్కరించకుండా మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఇట్లా ప్రజలపై మరింత ధరల భారం వేయడం శోచనీయమన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నదీ ఏమీలేదన్నారు. ఇప్పటికైనా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాక రమేష్, రాముడు, చాపా ముత్యాలరావు, వాడె గిరి, సున్నం జగన్, సోయం సీతారాములు, తాటి ముత్యాలరావు, చిన్నవెంకటేష్, మహాలక్ష్మి, ఊకే సరస్వతి,వాడె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 వరకే రాజీవ్‌యువ వికాస్ ధరఖాస్తుల స్వీకరణ

దమ్మపేట రూరల్, ఏప్రియల్ 10, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకోసం, వారి ఆర్థిక అభ్యున్నతి కోసం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం "రాజీవ్ యువ వికాసం" ధరఖాస్తులను స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ప్రజా పాలన కేంద్రం నందు ఈ నెల 14 వతేదీవరకు స్వీకరించ బడునట్లు యంపిడివో రవీంద్రరెడ్డి తెలిపారు. వివిద వర్గాల ప్రజలు ఉద్యోగం లేక ఆర్థికంగా వెనుకబాటుతనంతో కుటుంబజీవనం సాగించడం కష్టమని భావించిన ప్రజా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ అందించే దిశగా నిరుద్యోగ యువతీయువకులకోసం ఈ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐతే ధరఖాస్తు ఫారమును స్వయంగా పూర్తి చేసి, ఆన్ లైన్ చేసిన తర్వాత యంపిడివో కార్యాలయంలో నేరుగా లబ్దిదారుడే వచ్చి అందించాలని కోరారు. అభ్యర్ధుల ఎంపిక విషయం గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు అందలేదన్నారు. ఎంపిక ప్రక్రియ ఏవిధంగా ఉండబోతుందనే విషయాన్ని త్వరలోనే ప్రభుత్వ గైడ్‌లైన్స్ అనుసరించి వివరిస్తామని అన్నారు. మొత్తం మండలంలో ఏఏ వర్గాల వారు ఎంతవరకు ధరఖాస్తులు చేసుకున్నారో, క్యాటగిరిల వైడ్ గా విభజన చేస్తున్నామని తుది గడువు పూర్తయ్యాక పూర్తి వివరాలు తెలియజేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఎంపిక ప్రక్రియ ఏవిద:గా ఉండబోతుందనే అంచనాలు మాత్రం ఇప్పటివరకు అందలేదన్నారు. ఇంకా ఎవరైనా ధరఖాస్తు చేసుకోని వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పెరిగిన నిత్యవసరాలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

దమ్మపేట రూరల్, ఏప్రియల్ 10, ప్రభాతవార్త :

నిత్యవసరాలైన పప్పు, వంటగ్యాస్, నూనెల పై వివరీతంగా ధరలు పెంచుతూ పేదవారి నడ్డివిరుస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా స్థానిక పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ మాట్లాడుతూ జాతీయ కమ్యూనిస్టు పార్టీ ఆదేశానుసారం మండల కేంద్రాలలో నిరసనలు ధర్నాలు చేడుతున్మాన్నారు. దీనిలో భాగంగా వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిత్యవసరాలను విపరీతంగా పెంచి ప్రజలపై అధిక పన్నులు విధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా కేంద్రానికి అందిస్తున్న మన వాటా ప్రకారంగా తిరిగి సంక్షేమ ఫలాలను కేంద్రం అందించడంలేదన్నారు. కేంద్రానికి అత్యధికంగా పన్నుల రూపంలో ట్యాక్స్‌లు చెల్లించేది తెలంగాణ ఒక్కటే ఐనప్పటికి నిత్యవసరాల ను మన రాష్ట్రంలోనే అధిక ధరలకు విక్రయిస్తుండటం సిగ్గుచేటన్నారు. కేంద్రం తన వైఖరిని మార్చుకోక పోతే పార్టీ ఆదేశాను సారం నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి ప్రజా ఉధ్యమాలను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ,మండల సహాయ కార్యదర్శులు బత్తుల సాయి,యార్లగడ్డ మణికంఠ,లక్ష్మీనారాయణ, బెజవాడ రాము,జాన్‌బీ,నాగమణి,గాజుబోయిన కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## అమ్మసేవా సదనంలో అన్నదానం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తె తాటి మహాలక్ష్మి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అమ్మసేవా సదనం ఆశ్రమంలో తాటి వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు రవి కుమార్ వృద్ధులకు అన్నదానం చేసి ఆశ్రమ నిర్వాహకురాలు అనసూయకు రూ.10వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు పొట్టా రాజులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం నిరసన

దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం జరిపారు. ఈ మేరకు మండల కేంద్రం దమ్మపేట సెంటర్‌లో గ్యాస్‌బండతో కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు దిగివస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం మాత్రం తగ్గిన ధరలను వినియోగదారులకు దక్కనివ్వకుండా రకరకాల టాక్స్‌లపేరుతో తన ఖాతాలో వేసుకుంటుందని అన్నారు. బిజెపి ప్రభుత వ్ం అధికారంలోకి వస్తే అన్నిరకాల ధరలు తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు సామాన్య మద్యతరగతి అని తేడా లేకుండా ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచుతుందన్నారు. నిత్యావసర ధరలు, చమురు ధరలు పెంచడంతో ప్రజలపై మోయలేని భారం పడుతుందని అన్నారు. కేంద్రం గ్యాస్‌బండపై, పెట్రోల్‌పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, కె శ్రీనివాసరావు, దండు శ్రీను, ఏసు, జానీ, అనిల్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.







## నిత్యావసర ధరలను నియంత్రించాలని సిపిఐ ధర్నా

**- తహశీల్దార్ కార్యాలయంలో వినతి**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



మండిపోతున్న గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల ఆర్థిక పిరిస్థతులు, స్థితిగతులు, జీవన విధానం మెరుగుపడటం లేదని అన్నారు. రాజకీయ నాయకులు వారి వారి సొంత ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారు తప్ప ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసేవారు కరువయ్యారని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు బుద్ధితెచ్చుకొని ప్రజల అవసరాలను తెలుసుకొని దానికి అనుగుణంగా నడచుకోకపోతే త్వరలోనే వారిని గద్దె దించి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. మార్చి 14 మొదలుకొని ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకూ జాతీయ పార్టీ పిలుపుమేరకు అమరవీరులను, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ నూకారపు విజయ్‌కాంత్, జోగిరాజు, బలరామ్, పఠాన్ జలాల్, శ్రీను, చీపుర్ల సత్యవతి, రిజ్వాన, సూర్య కుమారి, సత్యం తదితరులు



పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఉపాధిహామీ పనులు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండలంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలోని తిరుమలకుంట పంచాయతీ కాలనీలో ఉన్న చెరువు పూడిక తీత పనులు ఇటీవల ప్రారంభమాయ్యాయి. గురువారం ఉపాధిహామీ కూలీలు అనేక మంది పూడిక తీత పనుల్లో నిమగ్నమై పనులు



# వైభవంగా శివాలయం జీర్ణోద్ధర్ణ దేవతామూర్తులను గురు మందిరంలోకి తరలింపు

**- భక్తుల హరి నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**



**కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

కామేపల్లిలో పురాతన మైన బాలత్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయం(శివాలయం) గురు వారం జీర్ణోద్ధరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున 3 గంటలకు శివాలయంలో గణేష్ పూజ హోమం, అంకురార్పణ తదిత ర కార్యక్రమాలతో వేద పండి తులు బలగం భార్గవ శర్మ నేతృత్వంలోని సుమారు 11 మంది పురోహితులు వేద మం త్రోచ్చారణలు మరోవైపు భక్తు లు శివనామ స్మరణ చేస్తుండ గా కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం దేవత మూర్తులను ఆలయం ఎదురు గా ఉన్న గురు మందిరంలోనికి మంగళ వాయిద్యాలతో తర లించారు. సుమారు 6 గంటల పాటు జరిగిన కార్యక్రమానికి కామేపల్లి తోపాటు పరిసర గ్రామ ప్రజలు వందలాది మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, మహంకాళి రామనరసయ్య, దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాస్, శేషా రావు, నాగయ్య కేశగాని వెంకటేశ్వర్లు, నెహ్రూ, ఫణి శర్మ, సాయి కుమార్, రఘు కుమా ర్, మోసం కృష్ణమూర్తి, తేరాల వెంకటేశ్వర్లు, నారాయణ రావు, అజ్మీర హరి , అజ్మీర రాందాస్, నాగు బండి హను మంతరావు, పెరుగు సైదులు, ఆరుద్ర బ్రహ్మం, బైరోజు శ్రీనివాసచారి, నాగేష్, మనోజ్ కుమార్, స్వర్ణ కుమార్, సతీష్, కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.







# అన్నారుగూడెంలో ప్రారంభమైన అంకమ్మ జాతర



**తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజా కార్యక్రమాలతో అంకమ్మ జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలంతా ఆలయ ప్రాంగణానికి చేరుకుని మంగళ తోరణాలు కట్టారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, అమ్మవారికి అభిషేకం, చీరే సారలతో మొక్కలు తీర్చుట, అమ్మవార్లను ఊరేగింపుకు సిద్దం చేయుట తదితర ఆథ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు దంపతులు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, దిరిశాల వెంకటయ్య, శ్రీనివాసరావు, భూమా ప్రసాద్, యండ్రాతి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తగ్గించాలి

**తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**




పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం తల్లాడ మండల అధ్యక్షురాలు గొడ్ల పుల్లమ్మ మాట్లాడుతూ ప్రధాని మోడి పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ళ వెన్నువిరస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని, లేనియెడల ప్రజా ఉద్యమాల ద్వారా బుద్ధిచెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసవమ్మ, సత్యవతి, శ్రీదేవి, లక్ష్మి, పద్మ, శ్రీను, లాల్‌మియా తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై పన్నులు, సంపన్నులకు రాయితీలు

**తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పేదలపై పన్నులు, సంపన్నులకు రాయితీలు కల్పిస్తూ నయా వంచన పాలన సాగిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. గురువారం మండల కేంద్రమైన తల్లాడలో పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా టియూసిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ మోడి ప్రభుత్వం కోటీశ్వరులకు మేలు చేసేందుకు చమురు, వంట గ్యాస్ ధరలను పెంచి పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నదే లేదన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని లేని పక్షంలో ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, రమణ, శ్రీను, రాఘువ, వెంకటేశ్వరరెడ్డి, ఆనందరావు, పుల్లయ్య, యాకూబ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బాధిత కుటుంబానికి రూ.40 వేలు ఆర్థిక సహాయం

**కారేపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్న పిట్టల బాలరాజు కుమారుడైన అశోకు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి బంజారా కాలనీ నివసిస్తున్న పలు కుటుంబాలు సహకారంతో లకావత్ రాములు ఆధ్వర్యంలో 40 వేల 600 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న బాలరాజు కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎల్ రాములు మాట్లాడుతూ బంజారా మహిళలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో వచ్చిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కష్ట సమయంలో మనకున్న దానిలో ఎంతో కొంత బాధితులకు సహకారం అందిస్తే బాగుంటుందన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలుమహిళ సభ్యులుబానోతు లక్ష్మి కేలోతు దేవి మాలోతు పద్మమాలోతు సరోజఅధ్యక్షులు కే లోతు రాములు, చౌహాన్ప్రధాన కార్యదర్శి బానోతుశంకర్ నాయక్ కన్వీన ర్ మాలోతు వెంకటేశ్వర్లు నాయక్ మాలోతు దేవ్ సింగ్ నాయక్ లాకా వత్తు హేమ్లా నాయక్తదితరులు పాల్గొన్నారు.

# కొండకొడిమలో పోషణ పక్షంపై అవగాహన

**వైరా, ఏప్రిల్10, ప్రభాతవార్త:**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండకొడిమ గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ మాట్లాడుతూ ఏప్రిల్8 నుండి 22 వరకు పోషణ పక్షంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక గ్రామ అంగన్‌వాడీ టీచర్ చావా సునీత ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. వారు తీసుకోవాల్సి న ఆహారంపై సూచనలు ఇచ్చారు. గర్భం దాల్చిన మహిళలు డెలివరీ వరకు ఆరోగ్యం పట్ల సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తల్లి పౌష్టికాహారం తీసుకుంటూనే శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఆహారాన్ని ఎక్కువ పరిమాణంలో తీసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులకు శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# చంద్రుపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

**కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సన్నబియానికి బోనస్ ఖమ్మం జిల్లాలోని అత్యధికంగా కల్లూరు మండలం రైతులకు అందిందని మళ్లీ ఇప్పుడు కూడా సన్నబియానికి బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎం ఏ ఓ రూప, ఏఈ శిరీష, కల్లూరుమార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, చెన్నూర్ సొసైటీ సీఈఓ మురళి, చంద్రుపట్ల గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, చెన్నూరు సొసైటీ డైరెక్టర్లు పరిగడుపు వెంకటేశ్వర్లు, కాటంనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, చంద్రుపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ రైతులు కాటంనేని బాబురావు, తూము నరసింహారావు, రాయి నాగేశ్వరరావు, ఆముదాల శ్రీను, వల్లపునేని అప్పారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, కోలా సత్యం, నెల్లూరు జగదీష్, దుగ్గిరాల సీతారాములు, పరిగడుపు బాబురావు, బ్రరె భారతిరాజా, జినుగు విజయదాస్, గోస్ అంజయ్య, కోమటి సాయి, పరిగడుపు మహేష్, పరిగడుపు వెంకటేశ్వర్లు (ఖాతా మేస్త్రి), ఉబ్బల్ రాంబాబు, నాగరాజు, కోమటి వెంకటనారాయణ, చప్పిడి నారాయణరావు, చప్పిడి నరసింహారావు, చప్పిడి గోపాలరావు, చీపు శీను, లింగన బోయిన శీను, లింగనబోయిన వెంకట నారాయణ, పైళ్ల పుల్లారావు, నాగేశ్వరావు, చిరంజీవి, వలరాజు, గ్రామ రైతులు, మధ్యబోయిన సత్యం బొట్టు నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, కుక్క వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రవి, వల్లభనేని శీను, గొల్లమండల ప్రసాద్, వల్లపునేని రవి, కొమ్మినేని రామ తదితరులు పాల్గొన్నారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సన్నబియానికి బోనస్ ఖమ్మం జిల్లాలోని అత్యధికంగా కల్లూరు మండలం రైతులకు అందిందని మళ్లీ ఇప్పుడు కూడా సన్నబియానికి బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఎం ఏ ఓ రూప ఏఈ శిరీష కల్లూరుమార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు చెన్నూర్ సొసైటీ సీఈఓ మురళి చంద్రుపట్ల గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ చెన్నూరు సొసైటీ డైరెక్టర్లు పరిగెడుపు వెంకటేశ్వర్లు, కాటంనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, యూత్



కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, చంద్రుపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ రైతులు కాటంనేని బాబురావు, తూము నరసింహారావు, రాయి నాగేశ్వరరావు, ఆముదాల శ్రీను వల్లపునేని అప్పారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, కోలా సత్యం, నెల్లూరు జగదీష్, దుగ్గిరాల సీతారాములు, పరిగడుపు బాబురావు, బ్రరె భారతిరాజా, జినుగు విజయదాస్, గోస్ అంజయ్య, కోమటి సాయి, పరిగడుపు మహేష్, పరిగడుపు వెంకటేశ్వర్లు (ఖాతా మేస్త్రి) ఉబ్బల్ రాంబాబు, నాగరాజు కోమటి వెంకటనారాయణ, చప్పిడి నారాయణరావు, చప్పిడి నరసింహారావు, చప్పిడి గోపాలరావు, చీపు శీను, లింగన బోయిన శీను, లింగనబోయిన వెంకట నారాయణ, పైళ్ల పుల్లారావు, నాగేశ్వరావు, చిరంజీవి, వలరాజు, గ్రామ రైతులు, మధ్యబోయిన సత్యం బొట్టు నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, కుక్క వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రవి, వల్లభనేని శీను, గొల్లమండల ప్రసాద్, వల్లపునేని రవి, కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.




## రాములోరి ముత్యాల తలంబ్రాలు ప్రారంభించిన డిఎం

**సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



సీతారాముల ముత్యాల తలంబ్రాలు కార్గో ద్వారా సత్తుపల్లి డిపోలో బుకింగ్ చేసుకున్న వారికి గురువారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కార్యాలయంలో అందజేశారు. ఇటీవల కార్గో ద్వారా 151 రూపాయలకు ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలు అందజేయబడును అని ఆర్టీసీ ప్రచార నిర్వహించి బుకింగ్ చేయడం జరిగింది. బుకింగ్ చేసుకున్న వారికి గురువారం నుండి ఇంటి వద్దకు తలంబ్రాలు పంపించబడును అని సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. అత్యధిక తలంబ్రాలు బుకింగ్ అవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా డీఎంధన్యవాదాలు తెలిపారు. ముత్యాల తలంబ్రాలు పంపిణీ కార్యక్రమంలో కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష, వి బి ఓ కిన్నెర ఆనందరావు ,ఎడిసిలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

**పెనుబల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పెనుబల్లి మండలం కు చెందిన 68 మంది లబ్ధిదారులకు 23,59,000 రూపాయలు విలువగల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి లకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి

### - పోషణ పక్షం కార్యక్రమంలో సిడిపిఓ

**సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సత్తుపల్లి సెక్టార్ ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో గురువారం ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ పిల్లలు పుట్టిన తర్వాత వారికి తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో క్రమం తప్పకుండా వేయించి వారిపట్ల ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని టీచర్లకు ఆమె సూచించారు. గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న బలమైన పౌష్టికాహార పదార్థాలను అందించాలని కనకదుర్గ సూచించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు రక్తహీనత లేకుండా ఆరోగ్య జాగ్రత్తల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కనకదుర్గ సిబ్బందికిసూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి సుజాత అంగన్వాడి టీచర్ ఎం నాగలక్ష్మి తల్లులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అప్రమత్తమైన సింగరేణి యాజమాన్యం..

### - సింగరేణి క్వార్టర్స్‌ని పరిశీలించిన పిఓ నరసింహారావు

### - క్వార్టర్స్ లో భద్రతా చర్యలు చేపడుతాం: పీఓ

**సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పివిఎన్ క్వార్టర్స్ లో మంగళవారం రాత్రి దొంగలుఆరు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి జొరబడి పెద్ద ఎత్తున బంగారం వెండి నగదు దోసుకెల్లి బీభత్సం సృష్టించిన తీరుకు ఉలిక్కిపడ్డ సింగరేణి క్వార్టర్స్ ఉద్యోగులకు యాజమాన్యం అప్రమత్త మై భద్రతా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు కిష్టారం ప్రాజెక్టు అధికారి జేవిఆర్ఓసి ఇన్చార్జి పిఓ ఎంవి నరసింహారావు సంక్షేమ అధికారులు దేవదాసు సందీప్ కుమార్లు గురువారం దొంగతనానికి గురైన సింగరేణి క్వార్టర్స్ లోని ఇళ్లను పరిశీలించి బాధిత ఉద్యోగుల తో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా సింగరేణి యాజమాన్యం పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపడతామని ప్రాజెక్ట్ అధికారి నరసింహారావు ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం క్వాటర్స్ చుట్టూ ఉన్న ప్రహరీపై పెన్సింగ్ ఏర్పాటుతోపాటు అవసరమైన చోట లైటింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటానికి సింగరేణి సిద్ధంగా ఉందని ఉద్యోగస్తులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని ప్రాజెక్టు అధికారి నరసింహారావు దేవదాసు సందీప్ కుమార్లు వారికి భరోసా ఇచ్చారు. దొంగలు దోసుకెళ్లిన బంగారం వెండి నగదు సకాలంలో రికవరీ చేయటానికి పోలీస్ అధికారుల ద్వారా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ బాలాజీ జేవిఆర్ఓసి సిహెచ్పి పెట్ సెక్రటరీ నాగేశ్వరావు అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీలు కోటి సురేష్, కోటి రసీదు ఇతర నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి నేత రాఘువరావుకి పితృవియోగం..

### - నివాళులర్పించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు

**సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన జిల్లా బిజెపి కార్యదర్శి నాయుడు రాఘవరావు తండ్రి నాయుడు నరసింహం గురువారం మృతి చెందారు. సమాచారంతెలుసుకున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమేష్ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు లు గురువారం కిష్టాపురం లోని ఆయన స్వగృహంలోకి వెళ్లి రాఘవరావు తండ్రి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలుసుకొని వారి తండ్రి నరసింహా మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం రాథోడ్ , నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు, ఖమ్మం జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిత్రా , జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన్ రావు , మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, బానోతు విజయ్, గొర్ల ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, చల్లా



నాగులు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాంబాబు, నాగస్వామి సీనియర్ నాయకులు , వెంకటరామారావు, సాయిచంద్, రమేష్, మంద శివ, సాలి శివ, చీకటి వసంతరావు, కార్తీక్ సుధాకర్ తదితరులు పాల్గొని సానుభూతి ని తెలియజేశారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం
- 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, రూరల్/ తిరుమలాయపాలెం ప్రభాతవార్త:

ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళ పేరుతో తరుగులు తీయవద్దు..రైతులను ఇబ్బంది పెట్టవద్దు

-రైతుల ముఖాముఖిలో జిల్లా కలక్టర్ ఆధేశాలు

నేలకొండపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః

ధాన్యం కొనుగోళ్ళ పేరుతో ఎటువంటి తరుగులు తీయవద్దని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి సమస్యలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆధేశించారు. గురువారం నేలకొండపల్లి మండలంలో జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పర్యటించారు. రైతుల పొలాలలో ఆర్వెస్ట్ యంత్రాలతో కోసిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి లోని మామిడి తోటలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించగా పలువురు రైతులు తమ సమస్యలను విన్నవించుకోగా జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పై విధంగా వ్యాఖ్యానించారు. మాయిశ్చర్ అయి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఆయన చెప్పారు. మండలానికి సరిపడా రైతులకు అవసరమైన ఖాళీ బస్తాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కాంటాలు వెయ్యగానే ధాన్యం లోడింగ్ చేయిస్తామని ఆయన చెప్పారు. రైతుల పాసుబుక్ సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. సాగు, త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని ఆయన చెప్పారు. రైతుల పొలాలకు వెళ్ళే దారులను ఉపాధి హామీ పథకం క్రింద బాగు చేయిస్తామని ఆయన అన్నారు. రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాల పై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆధేశించారు. అనంతరం, బోదులబండ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ళ తీరును ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్ధానిక మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో సిహెచ్ శివ, మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ, ఆర్లైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షుడు అనంతు కాశయ్య, రైతులు బాజా నాగేశ్వరరావు, పిట్టల వెంకన్న, మన్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వైరా ఇన్చార్జ్‌గా పెండ్ర అంజయ్య

- అధికారికంగా ప్రకటించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నియోజక వర్గాల ఇన్ చార్జ్ లను నియమించింది. అందులో భాగంగా కూసుమంచి మండలకాంగ్రెస్ నాయకుడు పెండ్ర అంజయ్యను వైరా నియోజక వర్గ ఇన్ చార్జ్ గా నియమించినట్లు పీసీసీ గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నదని, అందుకు నిదర్శనం పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచేలా మాట్లాడడమే అందుకు నిదర్శనమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు తలపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైరా ఇన్ చార్జ్ గా తనను ఎంపిక చేసిన పీసీసీకి, జిల్లా మంత్రులకు, నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపుతున్నట్లు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..

- విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశంలో ఏడీఏ
- నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కూసుమంచి ఏడీఏ సరిత, ఏవో వాణి

కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :



పురుగుమందులు, విత్తనాల డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో పురుగుమందులు, ఎరువులు, విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత మాట్లాడుతూ పురుగుమందుల విత్తనాల డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం విక్రయాలు జరపాలని, నిబంధనలు అతిక్రమిస్తే అట్టి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న వానాకాలానికి రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను అందించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్టు తెలిస్తే విత్తన చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీలర్లు ఎరువులు పీవోఎస్ మిషన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో ఆ డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల విత్తన రిపోర్ట్, పురుగుమందుల రిపోర్ట్ ప్రతి నెల 5వ తేదీలోపు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీ, సౌమ్య, ప్రియాంక మండలంలోని ఎరువుల, పురుగుమందుల, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# పాలకులారా ఇకనైనా స్పందించండి

-రైల్వే అండర్ పాస్ నిర్మాణంపై హామీలు బుట్ట దాఖలు -ట్రాక్ వద్ద గోడ నిర్మాణ పనులు చేపడుతున్న రైల్వే శాఖ
-ప్రత్యామ్నాయ దారి లేక పోతే రాకపోకలకు ఇబ్బందే -ఇప్పటికే "భోని" కూడా కాకుండానే మూతపడుతున్న దుకాణాలు

## - తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు, ప్రజానీకం...

.. మధిర ప్రభాతవార్త

రైల్వే మూడో లైన్ నిర్మాణం పనులు పట్టణ ప్రజల్లో వర్తక వ్యాపార వర్గాల్లో ఆందోళన నింపేదిగా మారింది. పట్టణాన్ని రెండుగా చీలుస్తున్న రైల్వే ట్రాక్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం హామీలు 20 ఏళ్లుగా అడుగు ముందుకు పడకపోవడంతో త్వరలోనే ట్రాక్ నిర్మాణం పూర్తయితే ఇరు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి...

ఉమ్మడి రాష్ట్రంలో ఓ వెలుగు వెలిగిన మధిర ప్రాంతం ఆ తరువాత కొనసాగుతున్న పరిస్థితులు తిరోగమన దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు. వర్తక వ్యాపార వర్గాలతో విద్యాసంస్థలతో నిత్యం రద్దీగా ఉండే నియోజకవర్గ కేంద్రంలో ప్రస్తుతం సాయంత్రం 8 దాటితే రోడ్లపై మనుషులే కనిపించని పరిస్థితి నెలకొంది... రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాలు కొంతమంది వర్తక వ్యాపారుల వ్యక్తిగత ఆస్తుల పరిరక్షణ వ్యవహారాలు కొద్దిరోజుల్లో పట్టణ వ్యాపారాలపై తీవ్రప్రభావిత పరిస్థితులు నెలకొననున్నాయి. పట్టణాన్ని మధ్యగా చీల్చుతూ వెళ్లే సౌత్ సెంట్రల్ రైల్వే కారిడార్ తో వన్ టౌన్ టూ టౌన్ గా ఉన్న పట్టణం మధ్య రాకపోకలకు ఆర్‌ఓబి మాత్రమే ప్రధాన రహదారిగా ఉంది. దీంతో గ్రామాల నుండి వచ్చే ప్రజలు ఇరు ప్రాంతాలలో ఉన్న వర్తక వ్యాపార



సముదాయాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఉన్న రైల్వే కాజ్వే (మోరి) నుండి ద్విచక్ర వాహనాలు ద్వారా కొనసాగించడం జరుగుతుంది. కాగా రెండున్నర దశాబ్దాల కాలంగా పట్టణాన్ని విభజించిన రైల్వే కారిడార్ (,గేటు)ప్రాంతంలో అండర్ పాస్ రహదారిని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు మేధావులు వర్తక వ్యాపార వర్గాలు చేయని ప్రయత్నం లేదు అంటే అతిశయోక్తి కాదేమో. అయినా 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న రాష్ట్ర పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పెద్దలు కనీసం మధిర ప్రాంతానికి ఉన్న అవసరాన్ని గుర్తించకుండా వ్యవహరించడం గమనార్హం. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఏడాదిన్నరగా కొనసాగుతున్న మూడో లైన్ నిర్మాణ పనులకు సంబంధించి రైల్వే శాఖ పనులను చేపడుతున్న క్రమంలో కూడా స్పందించకపోవడం గమనార్హం. కాగా ప్రస్తుతం మధిర రైల్వే స్టేషన్ కు సమీపంలో మూడో లైన్ నిర్మాణం లో భాగంగా పనులు చకచకా జరుగుతుండగా గేటు ప్రాంతంలో ఇప్పటివరకు కొనసాగిన మార్గాన్ని పూర్తిగా మూసివేసే విధంగా గోడనిర్మాణా న్ని చేపడుతుండడంతో సాధారణ ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఆర్‌ఓబి మీదుగానే ప్రయాణంచేయాల్సి న పరిస్థితి ఏర్పడనున్నదన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. దీనికి తోడు రైల్వే కాజవేగా ఉన్న మోరీ ప్రాంతం నుండి కూడా రాకపోకలను పనుల పేరుతో తాత్కాలికంగా మూసివేయగా, ఇది ఇలాగే కొనసాగుతుందని రైల్వే అధికారుల ద్వారా అనధికారికంగా అందిన సమాచారం.

### ఈ పరిస్థితులతో మూలన పడ్డ వ్యాపారం

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ప్రత్యామ్నాయం లేక వ్యాపారాలు నిర్వహించుకుని జీవన సాగిస్తున్న వర్తక వ్యాపార వర్గాలు చిరు వ్యాపారాలు ఇతర అవసర గృహోపకర దుకాణాలను నిర్వహించే కుటుంబాలపై ప్రజల రాకపోకలు లేకపోవడంతో తీవ్ర ప్రభావం పడుతున్నదన్న ఆందోళన నెలకొంది. ప్రధానంగా మధిరకు వ్యాపార కూడలిగా, ప్రభుత్వ కార్యాలయాలకు నెలవుగా ఉన్న టూ టౌన్ ప్రాంతంలో ఇటీవల కాలంలో వ్యాపారాలు నామమాత్రంగా సాగుతుండగా ప్రస్తుతం కొన్ని కొన్ని దుకాణాలలో ఒక్కో రోజు "బోనీ" కూడా కానీ పరిస్థితులు నెలకొన్నాయి అంటే ఈ పరిస్థితులకు కారణం వేరే చెప్పనక్కర్లేదు. సాయంత్రం 8 దాటితే పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం పరిస్థితులు కనిపిస్తుండడం మధిర అభివృద్ధికి సంకేతమా తిరోగమనానికి ఉదాహరణ అనేది పాలకులు తేల్చుకోవాల్సి న పరిస్థితి...

### ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు స్పందించాలి

మధిర నియోజకవర్గ కేంద్రంలో మేడిపండు చందంగా మారిన పరిస్థితులపై ఇప్పటికైనా ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు స్పందించి తక్షణ చర్యలకు పూనుకోవాల్సి న అవసరం ఉన్నదని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. రైల్వే అండర్ పాస్ రహదారి నిర్మాణం చేపట్టడం ద్వారా పట్టణాన్ని అనుసంధానం చేసే ప్రక్రియ తోపాటు ప్రజల రాకపోకలకు వీలు కలగడం ద్వారా గొలుసుకట్టు వ్యవస్థగా కొనసాగుతున్న వ్యవసాయ వర్తక వ్యాపార రవాణా రంగాల అభివృద్ధితో పాటు పరిస్థితులలో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజల అభిప్రాయం. ప్రస్తుతం కొనసాగుతున్న మూడో లైన్ నిర్మాణం పూర్తయితే అండర్ పాస్ రహదారి నిర్మాణం పై ఆశలు వదులుకోవాల్సిందే నని ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటి పైకి వచ్చి సమస్యను పరిష్కరించేందుకు కార్యచరణతో అడుగులయ్యాల్సి న అవసరం ఉన్నది.

# భద్రాచలం పోలీసుస్టేషన్‌లో ఏసీబీ దాడులు

**-సీఐ రమేష్, గన్‌మెన్ రామారావు, బయట వ్యక్తి కార్తీక్‌పై కేసు నమోదు**

**-వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ వై.రమేష్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సీఐ బరపాటి రమేష్, సీఐ గన్‌మెన్ రామారావు, పోలీసు శాఖకు సంబంధం లేని బయట వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడుతూ ... మార్చి 19వ తేదీన భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద విధులు పట్టణ పోలీసులు విధులు నిర్వర్తిస్తుండగా లక్ష్మీపురం నుంచి వస్తున్న ఒక గ్రావెల్ కలిగిన లారీ రావడంతో ఎటువంటి అనుమతితో గ్రావెల్‌ను నడుపుతున్నావని పోలీసులు ప్రశ్నించారు. కేసు నమోదు చేస్తామని లారీను పోలీసుస్టేషన్‌కు తరలించారు. సీఐ గన్‌మెన్ రామారావు జోక్యం చేసుకుని రాజీ కుదురుస్తానని, రూ.30వేలు లంఛం డిమాండ్ చేశాడని, లారీ ఓనర్ అంత నా



వల్ల కేసు నమోదు చేసుకోండి అంటే లేదు రూ.20వేలు తక్షణమే ఇవ్వు అని చెప్పి గన్‌మెన్ రామారావు స్నేహితుడు అయిన పోలీసు శాఖకు సంబంధం లేని కార్తీక్ అనే వ్యక్తి ఫోన్‌పే ఖాతాకు రూ.20వేలు పంపించుకున్నట్లు తెలిపారు. దీంతో నమ్మదగిన సమాచారం, ఆధారాలతో గురువారం రామారావును అదుపులోకి తీసుకుని విచారణ చేయగా సీఐ బరపాటి రమేష్ చెప్తేనే చేశానని ఒప్పుకున్నాడని తెలిపారు. దీంతో సీఐ బరపాటి రమేష్‌ను ఏ1గా, సీఐ గన్‌మెన్ రామారావును ఏ2గా, కార్తీక్ అనే ప్రైవేటు వ్యక్తిను ఏ3గా గుర్తిస్తూ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరిని వరంగల్ అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరుగుతుందని తెలియజేశారు. ఎవరైనా పబ్లిక్ సర్వెంట్ లంఛం డిమాండ్ చేసినట్లు అయితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి 1064ను సంప్రదించి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రారంభమైన పాలీసెట్ ఉచిత శిక్షణా తరగతులు

**- పాల్గొన్న డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తముగా ఉన్న 9 సింగరేణి ఉన్నత పాఠశాలలో ఈ నెల 10 నుంచి మే 10వ తేదీ వరకు ఎస్ఎస్‌సి పూర్తి చేసిన విద్యార్థి విద్యార్థినులకు టిఎస్‌పాలిసెట్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ప్రారంభోత్సవంలో సింగరేణి డైరక్టర్(పా), (పి పి), సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ విశిష్ట అతిథిగా హాజరై ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఆయన మాట్లాడుతూ... సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తముగా గల 9 సింగరేణి ఉన్నత పాఠశాలల్లో నెల రోజులపాటు ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి (10 వ తరగతి) పూర్తి చేసిన సింగరేణి ఉన్నత పాఠశాల లోని విద్యార్థులతో పాటు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, ప్రాజెక్టు ప్రభావిత, పరిసర ప్రాంతాల విద్యార్థులు కూడా టిఎస్‌పాలిసెట్ ఎంట్రన్స్‌లో అత్యధికముగా అర్హత సాధించే ఉద్దేశం తో మొదటిసారిగా ఉచితముగా టిఎస్‌పాలిసెట్ కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహితున్నామని తెలిపారు. కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాల నందు ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయుల నేతృత్వంలో ఈ రోజు నుండి 10.05.2025 వరకు ఈ కోచింగ్ క్లాసులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు డైరెక్టర్ ( పా) బి.సుశీల్ కుమార్, జాయింట్ సెక్రటరీ. కే. సునీల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సాయి సుజాత, గణితం, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

కొత్తగూడెం టౌన్, జనవరి 10 - ప్రభాతవార్త:

తెలంగాణ బొగ్గు గని కార్మిక సన్నంఘ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో పి.వి.కే 5ఇంక్లైన్ లో పనిచేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు అరుణ్ కుమార్ బానోతుతో పాటు వివిధ యూనియన్ లో పనిచేసే నాయకుడు ఐదుగురు సభలో జాయినింగ్ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంత రావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ,



దిండిగల రాజేందర్, టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస రావు, కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్, కేంద్ర కమిటీ సభ్యుడు కాగితపు విజయ్ కుమార్, ఏరియా పిట్ కార్యదర్శి సూరజ్ పాల్గొన్నారు.